జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

మేనేజింగ్ ఎడిటర్: నెల్లూరు శ్రీరామమూర్తి

ESTD. 1930
Regd. No. H. NL. 18
సంపుటి: 69 సంచిక 20
20-5-1988
శుక్రవారం
10 పేజీలు రూపాయి

సోమశిల ప్రాజెక్టులో 2కోట్లు గుటకాయస్వాహా?

మా ప్రత్యేక విలేఖరి

సోమశిల ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం మంజూరుచేసిన రెండుకోట్ల రూపాయల కరువు నిధులు స్వాహా అయిపోయాయా? నామినేషన్ల పేరుతో కాంట్రాక్టర్లు, ఇంజనీర్లు కలసి కొల్లగొట్టేశారా? సవివరమైన సమాచారం లభించలేదు కానీ, నమ్మకమైన వర్గాలద్వారా తెలిసిన దాన్ని బట్టి పెద్దఎత్తునే స్వాహా జరిగిందని తెలుస్తుంది.

రెండు మూడు నెలల్రకితం రాష్ట్ర ప్రభుత్వం నుంచి రెండుకోట్ల రూపాయలు కరువు నిధులు వచ్చాయట. ఆ నిధులను షట్టర్ల వంటి కీలకమైన పనులకు వాడకుండా మట్టిపనులకు మళ్ళించారట. అందులోనూ ప్రాజెక్టుకు సగం, ప్రాజెక్టుకు అనుబంధంగా తాంపైన ప్రవహిస్తున్న కాలువకు సగం కేటాయించారట.

టెండర్లు గిండర్లు పిలవడం, తక్కువ కోట్ చేసిన కాంట్రాక్టర్లుకు పని అప్పచెప్పడం వంటి పద్ధతులేవీ పాటించకుండా, మొత్తం రెండు కోట్ల రూపాయలను చిన్న చిన్న పనులుగా విడగొట్టి ఎస్టిమేషన్లు తయారు చేశారట. ఒక్కొక్కపని విలువ 60 వేలనుంచి 4 లక్షల రూపాయల వరకు ఉండేట్లు చూశారట. తర్వాత వీటన్నింటినీ ఇంజనీర్లు తమకు ఇష్టమైన కాంట్రాక్టర్లను పిలిపించి పనులన్నింటినీ పంపకం పెట్టారట.

నామినేషన్లపై పంపిణీ జరగడమంటే దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకోవడమే కదా! ఇంజనీర్ల ఆశీర్వాదంతో, అండతో కాంట్రాక్టర్లు టచ్‌మాలిష్‌గా పైపైన మట్టిపట్టి పనిపూర్తయిందనిపించి బిల్లులు వ్రాయించుకునేశారట. పైనుంచి క్రింది స్థాయివరకు అందరు అధికార్లకు వాటాలు అందడంతో పనులేమీ లేకుండా బిల్లులు వ్రాయడం, చెక్కులు డ్రాచేయడంలో ఎటువంటి ఆటంకాలూ ఎదురైనట్లులేదు. పని నాణ్యత పరిశీలించేదిక్కుకూడా లేదట. అంతా ఆఫీసులో కాగితాలపైనే జరిగిపోయిందట. రెండుకోట్ల రూపాయల ఖర్చుకు 80, 40 లక్షల రూపాయల పని కూడా జరగలేదని చెప్తున్నారు.

సోమశిల ప్రాజెక్టులో కుంభకోణాలు, గుటకాయస్వాహాలు కొత్త కాదుకాని మరీ ఇంత వ్యాప్తంగా పట్టపగలు నిలువు దోపిడీ చేయడమే విచిత్రంగా వుంది. అడిగేవాడు,

—కొరవ 6వ పేజీలో

జాతీయ నాయకత్వానికి మహానాడుద్వారా రామారావు ప్రయత్నం

(హైదరాబాదు వృత్తాంతం)

జాతీయ రాజకీయాలలో క్షీణిస్తున్న తన ప్రాబల్యాన్ని పునరుద్ధరించుకోవడానికి మహానాడును వేదికగా ఉపయోగించుకోవాలని ముఖ్యమంత్రి ఎన్టీరామారావు ప్రయత్నిస్తున్నారు. ఇటీవల కాలంలో జాతీయ ప్రతిపక్ష నాయకులెవరూ ఎన్టీ రామారావును అంతగా పట్టించుకోవడం లేదు. దేశాన్ని పట్టి కుదిపివేసిన బోఫోర్స్ ఉదంతం ప్రచారంలోకూడా వారు ఎన్టీఆర్‌కు పెద్దగా అవకాశం కల్పించలేదు.

రాజీవగాంధీకి ప్రత్యామ్నాయంగా దేశమంతటిలోనూ ప్రజలను ఆకట్టుకోగల్గిన జనాకర్షణశక్తి ఇప్పుడు వి. పి. సింగ్ ఒక్కడికే వుందని ప్రతిపక్ష నాయకుల విశ్వాసం. ద్వితీయ శ్రేణి నాయకత్వానికి ఎప్పుడూ అంగీకరించని హర్యానా ముఖ్య

-కొరవ 10వ పేజీలో

ప్రధానకార్యదర్శిత్వం వసంతకు ఇస్తారా?

విజయవాడలో జరుగనున్న మహానాడులో తెలుగుదేశం పార్టీ ప్రధానకార్యదర్శిగా శ్రీ వసంత నాగేశ్వరరావును నియమించవచ్చునని తెలుస్తూంది. చంద్రబాబు నాయుడు కర్షకపరిషత్ అధ్యక్షత స్వీకరించిన తర్వాత ఈ పదవి ఖాళీగావుంది.

వసంతకు బదులుగా విజయవాడ ఎమ్మెల్యే శ్రీ దేవినేని నెహ్రూకు మంత్రిత్వం ఇస్తారట. మోహన రంగా దాటిని తట్టుకోవాలంటే తనకు మంత్రిత్వం ఇవ్వకతప్పదని నెహ్రూ ఎన్టీఆర్‌కు చెప్పుకున్నారట.

NELLORE CENTRAL SCHOOL

Rohini Nagar (Muthukur Road) NELLORE-3 Ph. 6648

(Affiliated to Central Board of Sec. Education, New Delhi)

Admissions Open for JKG., SKG and I to VI Classes

School will be Re-opened on 9-6-1988

HOSTEL FACILITY AVAILABLE

Bus and Van Service available for students residing in Nellore Town

NOTE :- 1) JKG. and SKG. Classes will function as usual in our School at Gandhi Nagar (Behind Co-op. Central Bank) Nellore-1

2) For full particulars, please contact our School Office at Gandhi Nagar-Nellore.

-CORRESPONDENT

పంచాయితీలను పాడుబెట్టి సర్పంచ్‌లనుదిష్టిబొమ్మలంచేశారు

గ్రామ స్వపరిపాలనకు పునాదివంటి పంచాయతీల వ్యవస్థ తెలుగుదేశం ప్రభుత్వ అంతర్యానికి, ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ఏకఛత్రాధిపత్యానికి బలై నిర్వీర్యంగా మారిపోయింది; శిథిలమైపోయింది. మండలాల వ్యవస్థ ప్రవేశ పెట్టి, గ్రామ పరిపాలనను గ్రామీణుల ముంగిటకు తీసుకుపోతున్నామని ప్రగల్భాలు పలికిన ముఖ్యమంత్రి పంచాయతీలను పాడుపెట్టి, గ్రామ స్థాయిలో అసలు పరిపాలన అన్నదే లేకుండా చేస్తున్నారు.

వారసిద్ధ గ్రామ పరిపాలనకు పంచాయతీలు ఆయువుపట్టు వంటివి. ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మలు. గ్రామ అభివృద్ధిని, గ్రామ అవసరాలను, గ్రామస్థులను అవగాహన చేసుకున్న గ్రామ ప్రజల ప్రతినిధులే పరిపాలించుకునేందుకు ప్రవేశ పెట్టిన పవిత్రమైన వ్యవస్థ ఇది. గ్రామస్థాయిలో

> చెక్ డ్రాయింగ్‌పవర్ ఇవ్వలేనప్పుడు ఎన్నిక జరపడ మెందుకు?

నాయకత్వ లక్షణాలను ప్రేరేపించి, నాయకులను తయారుచేసేందుకుకూడా ఇది ఎంతో ఉపకరిస్తుంది. ఏళ్ళుం క్రితంవరకు జిల్లా, రాష్ట్ర స్థాయిలలో వివిధ పార్టీలు, ప్రభుత్వాలకు నాయకత్వం వహించిన ఎందరెందరో మహామహులు పంచాయతీల ద్వారా రాజకీయ జననాలు ఎత్తినవారే!

రాదారులు లేని ఊళ్ళుగా వున్న వేలాది గ్రామాలు నేడు రోడ్లు, విద్య, వైద్యం తదితర విషయాలలో ఎన్నో వసతులు సమకూర్చుకుని కళకళలాడుతున్నాయన్నా, అందుకు కారణం పంచాయతీలే ననడం అవాస్తవం కాదు.

గ్రామీణ జనజీవితంలో పెనవేసుకుపోయిన పంచాయతీ వ్యవస్థను ఎన్టీ రామారావు పాడుపెట్టేస్తున్నారు. ప్రజలకు ఏల్లి గవ్వ ఉపకారం చేయలేని పనికిమాలిన సంస్థలుగా తయారు చేస్తున్నారు; సర్పంచ్‌లను

-8వ పేజీలో

పినాకిని తీరం

ఏవీ ఆ విద్యాసంస్థలు?

దర్గామిట్టలో రెడ్డిజనసంఘంవారి హాస్టలు శంకుస్థాపనరోజు ఆ కార్యక్రమానికి హాజరైన ఒక ధనాఢ్యుడు నాలుగుమైళ్ళ దూరాన వుండిన మా ఇంటికి నేరుగా వచ్చారు. ఆయన అంతకు ముందుగాని, తర్వాతగాని ఎప్పుడూ నా వద్దకు రాలేదు.

సంగతేమిటంటే రెడ్డిజన సంఘం వారు హాస్టలు నిర్మాణానికి విరాళం అడిగారట. ఆయనకు అవిధంగా విరాళం ఇవ్వడం ఇష్టం లేదు. ఇరవై లక్షలుకాదు ఇంకా రెట్టింపు మొత్తమైనా స్వంతంగా వున్నత ప్రమాణాలతో కూడిన ఒక ఇంగ్లీషు మీడియం రెసిడెన్షియల్ స్కూలును నెలకొల్పాలనేది ఆయన సంకల్పం. నెల్లూరు జిల్లావారు తమ పిల్లల చదువుకై ఇతర చోట్లకుపోయి సీట్ల కోసం నానాయాతన పడవలసివస్తున్నదని, మనవారికి అదుర్గతి తప్పించాలనేదే తన కోర్కె అని ఆయన చెప్పారు. ఆయన నెలకొల్పదలచుకున్న స్కూలు రూపురేఖలు, స్థాయినిగూర్చి ఆ మిత్రుని వూహలు ఆకాంక్షలు విన్నప్పుడు నాకూ ఎంతో వుత్సాహం కలిగింది. పాశ్చాత్యదేశాల్లోవలె దానునెలకొల్పబోయే పాఠశాలనుకూడా అత్యాధునికంగా తీర్చి దిద్దాలని అతను వువ్విళ్లూరడంజూచి, అంతటి ఔదార్యం, వున్నత భావాలు గల అతన్నిచూచినాకుఎంతోఆనందంకలిగింది. తన సంకల్పాన్ని కార్యరూపంలో పెట్ట వలసిందిగా కోరుతూ ఆయన్ను మనసారా అభినందించాను.

ఆయనకు ఏదో ఆవేశంలోనో, వుద్రేకంలోనో కలిగిన సంకల్పంకాదు; చిత్తశుద్ధితోకూడినదే. ఆ పాఠశాల స్థాపన కోసం ఆయనతర్వాత ఒక ట్రస్టుకమిటీని ఏర్పాటుచేశారని, దాని అధ్యక్ష కార్యదర్శులుగా అన్నివిధాల అర్హులైనవారినే ఎన్నుకున్నారని తర్వాత విన్నాను. ఆపిమ్మట ఆ ప్రయత్నం ఏమైందో తెలియదు. ఎవరికా ఆయన వేరేమార్గంలో వడిపోయి సందువల్ల దీన్నిగూర్చి ఆలోచించే వ్యవధి లేకుండాపోయి వుండవచ్చు. 'దక్షిణాది కాన్వెంట్లు' మొదలు ఎన్నికలవరకు లక్షలకు లక్షలు వెదజల్లవలసి వచ్చిన కారణంగా ఆ సత్కార్యంవల్ల వుత్సాహం లేకుండాపోయి వుండవచ్చు. తన సంకల్పాన్నిగూర్చి నాతో ప్రస్తావించినాడు ఆయనలో వురకలు వేస్తుండిన వుత్సాహాన్ని జూచిన నాకు, ఏందేళ్ళగడిచినా ఆ సంకల్పం కార్యారంభదశకుకూడా అందుకోలేదంటే పైన వుదహరించిన కారణాలవల్లనే అవిధంగా జరిగిందని అనుకోక తప్పడంలేదు.

కాని రాజకీయాలు పదవులు తాత్కాలికం, అనిశ్చితం; వాటిమీద తగలవేసే ధనం బూడిదలోపోసిన పన్నీరుతో సమానం. అధికారాలు, విలువలేని ఒక చిన్న పదవికోసం లక్షలకు లక్షలు దండగ చేసే దానికంటే; తనకు స్వంతంగా కల్గిన ఆ సత్సంకల్పాన్ని క్రియారూపంలో పెట్టి వుంటే దానిమీద పెట్టినపెట్టుబడి సార్థకమయ్యేది; తనకీర్తి అజరామరమయ్యేది. శాశ్వతము, సార్థకము, బహుజనప్రయోజకమైన ఈ సత్కార్యానికి తిలోదకాలివ్వ వద్దని ఆ మిత్రునికోరుతున్నాను.

ఆమధ్య ఇంకో బ్రహ్మాండమైన విద్యా సంస్థల సముదాయ పథకమంటూ ఒక వార్త వినబడింది. ఆ విద్యాసంస్థల కోసం నెల్లూరులో భూ సేకరణకూడా జరుగుతున్నదని, అధినాథులు అపూర్వమైనరీతిలో ఆదర్శప్రాయమైన, విద్యాసంస్థలను నెలకొల్పి, వాటి నిర్వహణను పుట్టపర్తి సాయిబాబాకు అప్పగించబోతున్నారనికూడా విన్నాను. చిత్తుకాగితాలవలె కరెన్సీకాగితాలను విచక్షణారహితంగా పరమ దుబారాగా గాలికి ఎగరవేసే బదులు;

-8వ పేజీలో

కొత్త టీవీఎస్-సుజుకి ఎ ఎక్స్ 100 ఆర్

పూర్తిగా సరిక్రొత్త విశిష్టతలతో, ఇంతకుముందుకన్న అధిక శక్తితో, మరింత దృఢంగా రూపొందించబడింది.

TVS-SUZUKI *AX100R*



BUILT TOUGH TO LOST LONG

కొత్త టీవీఎస్-సుజుకి ఎ ఎక్స్ 100 ఆర్ అన్నిటికన్న మరింత శక్తిగలిగి, దృఢమైనదై బాగాపనిచేసే మోటార్‌సైకిల్ కావడానికి ఎనిమిది కారణాలున్నాయి అవి:

కొత్తగా బలపరచబడిన ఆల్-స్టీల్ ఫ్రేమ్ : ముందుకన్న 30 శాతం అధిక దృఢత్వంతో, ఎక్కువ బరువు, ఏ రూ కూర్చేటుండా-98 కిలోలు, నడిచేటప్పుడు ఎక్కువ స్థిరత్వానికి.

మరింత దృఢమైన "ఫ్రంట్‌షాక్ అబ్జార్బర్" : అధిక ఒత్తిడిని తట్టుకోగల స్టీల్‌తో తయారు చేయబడింది. హాయిగా నడిచేందుకుగాను ముందుకన్న 70 శాతం దృఢంగా.

హెవీ డ్యూటీ హైడ్రాలిక్ సస్పెన్షన్ షాక్ అబ్జార్బర్స్ : రోడ్డుమీద ఎలాంటి ఒడుదుడుకులనైనా తట్టుకునేందుకు.

ముందుకన్న మెరుగైన కొత్త ఇంజను : మామూలుగా నడిపే పరిస్థితులలో ప్రతి లీటర్‌కి 57 కిలోమీటర్లు నడిచే అనువు.

మరింత వెడల్పైన రిమ్, టైర్లు : ముందువి 2.75 అంగుళాలు, వెనుకవి 3.00 అంగుళాలు, రోడ్డు తడిగావున్నా, పొడిగావున్నా గట్టి పట్టుకోసం.

క్రోమ్ ప్లేటెడ్ మడ్‌గార్డ్స్ : మరింత రక్షణ కోసం ముందుకన్న మరింత లోతుగా, పొడవుగా.

సాటిలేని జంట వారంటీ : ఇంజనుకి 20,000 కిలోమీటర్లవరకు / 12 నెలలకు మరియు పూర్తి మోటర్‌సైకిలుపై 10,000 కిలోమీటర్లవరకు / 9 నెలలకు, టూ-వీలర్స్ అన్నిటికన్న ఎక్కువకాలానికి.

రుజువైన విశ్వసనీయత : ఇందుకు సాక్ష్యం సంతృప్తి చెందిన 1,80,000 మందికి పైగా గల టీవీఎస్-సుజుకి ఎ ఎక్స్ 100 సొంతదారులే మరి.

యం. జి. బ్రదర్స్

దర్గామిట్ట - నెల్లూరు. ఫోన్స్ : 4976, 641.3

రైతుసోదరులకు శుభవార్త

దేశ విదేశాలలో పేరెన్నికగన్న హిందూస్తాన్ లీవర్ లిమిటెడ్ సికింద్రాబాద్ వారి ప్రొద్దుతిరుగుడు పువ్వు (H L-7) ఫౌండేషన్ విత్తనాలు సప్లయిచేసి తిరిగి విత్తనాలిచ్చుద్వారా అగ్రిమెంటు బాండు ఇచ్చి గ్యారంటీగా కొనడము జరుగుతుంది.

1) పంటకాలం-85-90 రోజులు.
2) క్వింటాలు ఖరీదు=2000/- రూ॥
3) ఎకరా పెట్టుబడి=1,500/- రూ॥ లోపు
4) ఎకరాకు దిగుబడి=2—4 క్వింటాళ్ళు
5) ఎకరా నికరాదాయం=2,000-5,000 రూ॥లు

రైతుసోదరులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి లాభాలను పొందగలరని ఆశిస్తున్నాము.

వివరములకు :

బి.కె.ఎస్. మూర్తి	బి.వి. రమణారెడ్డి, వి. గంగరాజు
సేల్స్ ఆఫీసర్	ఆర్గనైజర్స్
హిందూస్తాన్ లీవర్ లిమిటెడ్	విజయలక్ష్మి షాపింగ్ కాంప్లెక్స్
సింహపురి హోటల్	(pp. A . సిస్)
నెల్లూరు.	సుబేదార్ పేటరోడ్, నెల్లూరు.

జమీన్ రైతు

తీవ్రవాదులపై చర్య

పంజాబ్ స్వర్ణదేవాలయం సిక్కు తీవ్రవాదుల చెరనుంచి మరొకసారి విముక్తమైంది. దాదాపు వారంరోజులపాటు భద్రతాదళాలు అత్యంత ఓర్పుతో జరిపిన పోరాటం జయప్రదంగా ముగిసింది.

నాలుగేళ్ల క్రితం భింద్రన్ వాలే మొదటిసారిగా తన దేశ విద్రోహ కార్యకలాపాలకు స్వర్ణాలయాన్ని నిలయంగా మార్చి, మతం ముసుగులో అత్యంత కిరాతక కృత్యాలు నిర్వహించేవారు. అతడి కసాయిమూకను దేవాలయంనుంచి బయటకు పంపడానికి రక్తపు టేరులు ప్రవహింపచేయవలసి వచ్చింది. ఆ 'ఆపరేషన్ బ్లూ స్టార్' తద నంతర పరిణామాలలో ఇందిరాగాంధీయే ఆత్మార్పణ చేయవలసి వచ్చింది. పంజాబ్ అగ్నిగుండంగా మారిపోయింది.

ఇప్పటి 'ఆపరేషన్ బ్లాక్ థండర్' మొదటిదానికి పూర్తిగా భిన్నమైనది. అప్పుడు ఆయుధధారులైన సైనికులు నేరుగా దేవాలయ అంతర్భాగంవరకు వెళ్లి భీషణ సమరం సాగిస్తే, ఇప్పుడు ప్రత్యేక శిక్షణ పొందిన బ్లాక్ క్యాట్ కమెండోలద్వారా కన్నంలోని ఎలుకలను బెదరబెట్టి బయటకు లాగినట్లు తీవ్రవాదులు తమంతటతాము చేతులెత్తి ఆయుధాలు విసర్జించి లొంగిపోయేట్లు చేశారు.

9 తేది ఆపరేషన్ బ్లాక్ థండర్ మొదలైనప్పుడు 1984 నాటి పరిస్థితి మరొకసారి పునరావృతం కాక తప్పదనిపించింది. మునుపటి కంటే ఆధునిక ఆయుధాలు, రాకెట్ లాంచర్లు కల్గివున్న తీవ్రవాదులను మట్టుబెట్టడంలో ఇంకెందరు సైనికులు ఆత్మత్యాగం చేయవలసి వస్తుందోననే భయమేర్పడింది. కాని మనభద్రతాదళాలు అత్యంతసంయమనంతో, సమర్థతతో వ్యవహరించి చేపట్టిన కార్యాన్ని అనుకున్నదాని కంటే ముందుగా సునాయాసంగా పూర్తిచేశాయి. ఒక్క సైనికుడూ స్వర్ణాలయం గర్భగుడి అయిన హర్మిందర్ సాహెబ్‌లోకిగాని, పరిక్రమలోకిగాని పాదం పెట్టలేదు. ఇద్దరు సి ఆర్ పి ఎఫ్ జవాన్లు తప్ప మరెవ్వరికీ ప్రాణప్రమాదమేర్పడలేదు. తీవ్రవాదులను మట్టుబెట్టాలనే ధ్యేయంతోకాక, వారిని భయపెట్టి లొంగదీయాలనే సంకల్పంతో, స్థిర చిత్తంతో వ్యవహరించి, విజయులైనారు. పంజాబ్ గవర్నర్ ఎస్.ఎస్. రే, రెబిరో, కె. పి. ఎస్. గిల్ వంటి అధికారులను జాతి యావత్తు అభినందనలతో ముంచెత్తుతున్నది.

ఇల్లలుకగానే పండుగకానట్లే స్వర్ణాలయం విముక్తితోనే తీవ్రవాదుల బెడద తొలగిపోయిందని భావించరాదు. ఆ పొరపాటు అభిప్రాయం ఎవరిలోనూ కలుగకూడదనడంకోసమే కాబోలు ఈ కసాయి మూకలు ఈవారం పదిరోజులలోనే వంద నిండు ప్రాణాలు హరించి వేశాయి. పంజాబ్ తీవ్రవాదం ఒక్క స్వర్ణాలయానికి పరిమితంకాలేదు, ప్రతిఇంటిలో ఆ విషవృక్షం వ్రేళ్ళూనివుంది. మొండికిబండిలాగా ఎన్నిసార్లు హతమార్చినా మళ్లీమళ్లీ తల ఎత్తుతూనేవుంది.

తీవ్రవాద ముఠాలలోని ప్రముఖులు చాలామందే ఇప్పుడు లొంగిపోయారు. తత్ఫలితంగా టెర్రరిస్టులకు నాయకత్వ లోపం ఏర్పడే అవకాశంవుంది. దీన్ని జాగ్రత్తగా వాడుకుని కేంద్రప్రభుత్వం ఈ సమస్యా పరిష్కారానికి రాజకీయ ప్రయత్నాలు చేయడం అవసరం.

స్వర్ణాలయం మరొకసారి తీవ్రవాదుల నిలయంగా మారకుండా చూడవలసిన బాధ్యతకూడా పంజాబ్ ప్రభుత్వంపైవుంది. ఊళ్లమీద పడి ఉన్మాదులవలె మారణకాండ చేయడం, గురుద్వారాలలోకి దూరిపోయి దరానాగా బ్రతకడం తీవ్రవాదులకు మామూలైపోయింది. వారిని వెలికి లాగాలంటే ఒకమోస్తరు యుద్ధం తప్పడంలేదు. అటువంటి కరడుగట్టిన నరహంతకులు స్వర్ణాలయంలోకి అడుగు పెట్టకుండా అన్ని ప్రవేశ ద్వారాలలో గట్టి నిఘా విధించాలి.

గవర్నర్ శ్రీ ఎస్. ఎస్. రే రాష్ట్రంలోని అందరు తీవ్రవాదులు ఆయుధాలు విసర్జించి లొంగిపోవాలని హెచ్చరిక చేశారు. ఆపరేషన్ బ్లాక్ థండర్ విజయం ఆయనలో ఆత్మవిశ్వాసాన్ని అతిశయింపజేసినట్లున్నది. హెచ్చరికలతో, బెదిరింపులతో తీవ్రవాదులు లొంగిపోయేటట్లయితే పంజాబ్ ఈ దుస్థితికి చేరుకొనేదేకాదు. సాధించిన విజయంతో అహంభావం పెంచుకోకుండా, మరింత ఓర్పుతో ప్రసన్నతతో వ్యవహరిస్తేనే ఈ జటిల సమస్యకు పరిష్కారం. లేకుంటే ఎన్నేళ్ళుగడచినా, ఎన్నివేల ప్రాణాలు హతమైనా తీవ్రవాదం తొలగిపోదు.

జమీన్ రైతు

20-5-1938

నెల్లూరు మునిసిపల్ రంగము

నెల్లూరు మునిసిపల్ రంగంలో కలిగిన అల్లకల్లోలముగురించివిచారించుటకై ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్‌సంఘం ప్రధాన కార్యదర్శిగారగు శ్రీ గొర్లె పాటి బ్రహ్మయ్యచౌదరిగారు 19 తేది నెల్లూరుకు వచ్చిరి. 18 మంది కాంగ్రెస్ మునిసిపల్ సభ్యులను, జిల్లా సివిల్ బోర్డు, టవున్ సివిల్‌బోర్డువారందరు టౌనుహాలులోసమావేశమైరి. బ్రహ్మయ్యగారు రహస్యంగాబహిరంగస్టేట్‌మెంట్ గావించుచుండగా ఎ. సి. సుబ్బారెడ్డిగారు ఆక్షేపించిరి. బహిరంగ విచారణ జరపాలని, మధ్యాహ్నం నుండి రాజాగారి బంగళాలలో విచారణ జరిగింది. కాంగ్రెస్ సభ్యులందరు ఏకవ్యక్తిగా ప్రవర్తించినయెడల 18 మంది సభ్యులు రాజీనామా చేసినయెడల పని కోరిన సభ్యులు అధిష్టానంగా జరిగినదని పంపమని కోరిరి. ... ఏ నిర్ణయము అబుకుంటిదియు రాలేదు.

సోషలిస్టులపై కాంగ్రెసు మితవాద నాయకుల దాడి

నెలరోజులుగా అనుకుంటున్నపని నేడు జరిగినట్లు పత్రికలలో కన బడింది; కామ్రేడ్స్ అల్లూరి సత్యం, గారపాటి సత్యనారాయణ, కానూరి బలరామయ్య, శెట్టిపల్లి వెంకటరత్నం మొదలగు సోషలిస్టులను కాంగ్రెస్ కమిటీలనుండి తొలగించడం, పట్టాభిగారు ఈ చర్యను దిద్దుకొనేవరకు ఆంధ్రరాష్ట్రములో సోషలిస్టువిప్లవం నిలిచే విప్లవాన్ని చెందకూడదు. కాంగ్రెసును విచ్ఛిన్నం కావించడానికి, కాంగ్రెసును బలహీన పరచడానికి పట్టాభిగారి ఐక్యతే కారణమౌతాయి. కాంగ్రెసు పేరుతోపాటు జిల్లా జా తీయ సంఘటనద్వారా స్వాతంత్ర్య పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికాకుండా అండగా సాగించాలని హెచ్చరిస్తున్నాను.

—పుచ్చలపల్లి సుందరయ్య
ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టుపార్టీ కార్యదర్శి.

50 ఏళ్ల క్రితం ఈ వారం

రథంక్రింద బిడ్డను వేసారు

నెల్లూరికి 6 మైళ్ళదూరంలోవుండే నరసింహులుకొండమీద తిరునాళ్ళు జరుగుతూవుండే రథోత్సవమునాడు రథంచక్రంక్రింద ఒక బిడ్డ పడిపోతున్నదని పెద్దగల్లంతు పుట్టింది. రథంసాగలేదు. తరువాత ఇదంతా ఫిలింకోసరమంది. ఫేమస్ ఫిలింస్‌వారి "తిరుపతి వెంకటేశ్వర మహాత్మ్యం" ఫిలింలో ఇది ఒకముఖ్యమైన ఘట్టం. వెంకటేశ్వర్లు మహాత్మ్యం తెలిపేది అని చెప్పినతర్వాత యాత్రికులు శాంతించారు, షూటింగ్ జరిగింది. ★

ఏమేలుచేశారనిఈమహానాడు?

మహానాడు పేరుతో ముఖ్య మంత్రి ఎన్ టి రామారావుగారు చేస్తున్న అట్టహాసానికి,ఆర్భాటానికి అర్థంపర్థంలేకుండా వుంది. ఏమిఘనకార్యము చేసినందుకు, ఏమి విజయాలు సాధించినందుకు ఈ ఉత్సవం? నిరుద్యోగులసంఖ్య పెంచినందుకా? అన్నిటా నిధులకోత విధిస్తున్నందుకా? ప్రభుత్వ ఖజానాను దివాలా తీయించినందుకా? లేక విద్యుత్ పరిస్థితినిఅధ్వాన్న స్థితికితెచ్చి, పరిశ్రమల మూతకు దారితీస్తున్నందుకా? రాష్ట్రాన్ని అన్నివిధాలా తిరోగమనానికి తీసుకుపోతున్న ఈ కాషాయాంబరధారి విజయోత్సవం చేసుకోవడం విడ్డూరంగావుంది.

పల్లెటూళ్ళలో సంతలు, పట్నాల్లో సర్కసులు, ఎగ్జిబిషన్‌లు నిర్వహించినట్లు మహానాడులో కోడిపందాలు, ఎడ్లపందాలు, జెయింట్‌వీల్స్ ఏర్పాటు చేయడమేమిటి? ఇందుకు నోరువాయి లేకుండా చేవచచ్చి, భృత్యులకంటే హీనంగా పడివున్న మంత్రులు తందాన పాడటంయేమిటి? ఎన్ టి ఆర్ పుట్టిన రోజుకు "మహానాడు" అని పేరుపెట్టి, దానికి లేనిపోని తోకలు తగిలించి, మసిబూసి, మారేడు కాయచేసి, ప్రభుత్వ పరంగా కోట్లాది రూపాయలు దుర్వినియోగం చేస్తున్న ఈ దిక్కుమాలిన తెలుగుదేశం వైఖరిని ప్రతి ఒక్కరూ ఖండించాలి.

కావలి -కె. జగదీశ్వరరావు

కటౌట్‌లపై అదుపు అవసరం

సినిమా థియేటర్లముందు, టౌన్‌లో ముఖ్యమైన కూడళ్ళలో వేలాది రూపాయల ఖర్చుతో, ఆకాశమెత్తున కటౌట్లుఏర్పాటు చేసే పద్ధతిని అదుపు చేస్తే మంచిది. కేవలంప్రజలవేలంవెర్రిని, దురభిమానాన్ని సొమ్ము చేసుకోడానికి నిర్మాతలు డిస్ట్రిబ్యూటర్లు వేస్తున్న ఎత్తు మాత్రమే ఈకటౌట్లు. ఈమధ్య కోఆపరేటివ్ బ్యాంక్ వద్ద కట్టిన ఒక బ్రహ్మాండమైన కటౌట్ ట్రాఫిక్ సెంటరైన ఈ ప్రాంతంలో ఎన్ని సైకిల్ రిక్షా ప్రమాదాలకు దారితీసిందో చెప్పలేము. పైగా ప్రకృతి బీభత్సాలకు, ఈదురుగాలులు, సుడిగాలులు, వర్షాలు, తుఫానులకు నిలయమైన నెల్లూరు వంటి ఊళ్ళలో ఇటువంటి కటౌట్‌లు విరిగిపడి ప్రమాదాలకు దారితీసే అవకాశంవుంది. కావున మున్సిపల్ అధికార్లు కటౌట్ల విషయంలో అదుపువిధించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

నెల్లూరు -చంద్రశేఖర్

నాకు నచ్చిన శీర్షిక

జమీన్‌రైతు అభిమాన పాఠకులలో నేనొకడిని. పినాకినీ తీరం నాకు మరీమరీ

జనవాణి

నచ్చిన శీర్షిక. మీ పత్రికకే హైలైట్ ఇది. మీరు నిర్మొహమాటంగా ఈ శీర్షికలో వ్రాసే అభిప్రాయాలు చదవతగినవి. ఇది స్థానిక పత్రికే అయినప్పటికీ సంపాదకీయాలలో మీరు వ్రాసే జాతీయ అంశాలు స్పష్టంగా వున్నాయి. 50 ఏళ్ళక్రితం ఈవారం శీర్షిక అనాటివిశేషాలను ఈనాటి యువతరానికెరిగించే ఒకగొప్ప శీర్షిక. అనాటివృద్ధులు తమజ్ఞాపకాలు నెమరు వేసుకోవచ్చు ఈ శీర్షికద్వారా. సినిమా కోసం రెండుపేజీలు జమీన్‌రైతులో కేటాయించడమనవసరం. సినిమా విశేషాల కోసం సినిమాపత్రికలు చాలావున్నాయి గదా! జిల్లావార్తలు పెంచండి; నెల్లూరు ముచ్చట్లు పసందుగావున్నాయి. నెల్లూరీయులు ఏదేశమేగినా, ఎందుకాలిడినా తమ పత్రికగా అభిమానించే ఏకైకపత్రిక జమీన్‌రైతు అనిచెప్పడం అతిశయోక్తి కాదు, వాస్తవం.

కావలి -వి. వి. నరసింహాచార్యులు
అడ్వొకేటు

పిచ్చాసుపత్రికి పోకుండా..

గతవారం పినాకినీ తీరంలో మాజీ రెవిన్యూ మంత్రి శ్రీనివాసులురెడ్డి గారిపై మీరు వ్రాసిన విశేషాలు ఆయన చరిత్రను అద్దంలో చూపినట్లున్నాయి. శీనయ్యగారు పిచ్చాసుపత్రికి పోకుండా మర్యాదగా రాజకీయ అస్త్రసన్యాసం చేస్తే పరువు దక్కుతుంది.

కావలి - ఎ. వి. లక్ష్మీసత్యనారాయణ

పురపాలక సంఘ కార్యాలయము, నెల్లూరు

ఆర్.సి. సి. నం. 4540/87-ఎఫ్ 2 18-5-88

ఎరువుల టెండరు నోటీసు

నెల్లూరు పురపాలక సంఘములో 1983-84, 1984-85, 1985-86 మరియు 1986-87 సంవత్సరములలో తయారైన వేలము వేయబడక మిగిలియున్న ఎరువు మరియు 1983-84 సంవత్సరములో వేలము వేయబడి బ్యాలెన్సు కట్టనందున వారియొక్క టెండరు డిపాజిట్టు మునిసిపల్ నిధులకు జమ చేసుకొనిన ఎరువును అమ్ముటకు మీవద్దనుండి సీలువేయబడిన టెండర్లు తేది 30-5-88న సాయంకాలము 3-00 గంటల వరకు కమీషనరు గారిచే స్వీకరింపబడి అదేరోజున హాజరైన టెండరుదార్ల సమక్షమున సాయంకాలం 4 గంటలకు పరిశీలించబడును. టెండరు దాఖలు చేయదలచినవారు టెండరు షెడ్యూలు 1-కి రు. 10/-లు మునిసిపల్ ఖజానాలో చెల్లించి టెండరు షెడ్యూలు పొందవచ్చును ధరావత్తు సొమ్ము లాటు 1-కి రు. 50/- మునిసిపల్ ఖజానాలో చెల్లించి సదరు రసీదును షెడ్యూలుకు జతపరచవలయును. టెండరు షెడ్యూలు ఖరీదు వాపసు యివ్వబడదు. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును. డిమాండు డ్రాఫ్టులు, చెక్కులు స్వీకరించబడవు

1) టెండరు షెడ్యూలుకు ఆఖరు తేది 27-5-88
2) టెండరు ధరావత్తు ఆఖరు తేది 28-5-88

యస్. ఎ. సత్తార్
కమీషనరు

దేశంలో 'న్యాయం' అంగట్లో అమ్మే వస్తువైపోయింది!

మద్దాలి
మల్లికార్జునరావు
బి. కాం., బి. ఎల్.

వర్గ భావజిత పౌరుషికి సొంత ఆర్థిక రాజకీయ న్యాయ సమస్యలను ప్రజా కోర్టు ముందే చర్చించడం ఆనవాయితీ. పురాతన కాలంలో రాజ్యాంగబద్ధ రాజ్యాంగబద్ధ రాజ్యాంగబద్ధ

నెల్లూరు నాల్గువీధుల్లో
విహారకుడు

ఉష్ణోగ్రత

నెల్లూరులో ఈ వారం అత్యధిక ఉష్ణోగ్రత వివరం—

14 తేది	110. 3 డిగ్రీ ఫా.హీ.	
15 ..	106. 7	..
16 ..	104. 0	..
17 ..	108. 1	..
18 ..	104. 9	..
19 ..	105. 6	..

ఆదివారం నుండి ఉష్ణోగ్రత తగ్గిందనే గాని ఉక్కపోత; తాపం ఎక్కువగావుంది మనుషులను పిల్చివేస్తున్నది. ఈ వుక్క—బెమట, విద్యుచ్ఛక్తికోత ప్రజలు నరకం ఇప్పుడే ఇక్కడే అనుభవిస్తున్నారు!

ఇంటర్ ఫలితాలు

సీనియర్ ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు మాకు అందినంతవరకు దిగువ ఇస్తున్నాము. బ్రాకెట్‌లోనివి ఫస్ట్ క్లాసులు.

కాలేజి హాజరైన ఉత్తీర్ణులు శాతం అభ్యర్థులు

నెల్లూరు

స్వర్ణోదయ	661	269	41.0
కె. ఎ. సి.	367	152 (38)	41.0
టి.కె.పల్లి	400	161 (25)	37.7
వేణుగోపాలస్వామి	149	46 (4)	31.0
వి. పి. ఆర్. ఆర్.	60	18	30.0
విద్యానగర్	216	124 (37)	57
నాయుడుపేట	157	78 (11)	49.6

జి. కాం. సమావేశం

30 తేది జిల్లా కాంగ్రెస్ కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటుచేశాడట అధ్యక్షుడు శ్రీ కె.వి. సుబ్బారెడ్డి. ఆశ్చర్యంలేదు; అబద్ధం కాదు; నిజమే! పి. సి. సి., డి.సి.సి. సమావేశాలు జరపడమనేది ఈరోజులలో గొప్ప సంఘటనక్రిందనే లెక్క. మొన్న వెంగళరావుగారు పి. సి. సి. కార్యవర్గ సమావేశాన్ని ఏర్పాటుచేశారు; ఆరుమాసాల మెరువులతో పెద్ద గొడవే వుంటుందని వూహించారు; నిశ్శబ్దంగా జరిగిపోయింది. రేపు డి. సి. సి. కూడా అంతే.

జిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశంలో సెమినార్లు గమినార్లు ఏర్పాటుచేసే విషయమైచర్చిస్తారట. శ్రీ జనార్ధనరెడ్డికూడా ఈ సమావేశంలో పాల్గొంటాడట. ఆయన జూన్ 2 తేది తిరుపతిలో జరిగే చిత్తూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ సమావేశంలోకూడా పాల్గొంటారట. రాష్ట్రంలోని కాంగ్రెస్ నాయకులు నిర్వ్యాపారులుగా లేకుండా వెంగళరావుగారి ఉత్సాహాలు ప్రసారం చేయాలి; శ్రీ జా. జ. ర. న, విజయనగరం, విశాఖపట్నాల కాంగ్రెస్‌వ్యవహారాలుచూడ వారికి శ్రీ జనార్దనరెడ్డిని నియమించారు. అట్లనే నెల్లూరు,కడపజిల్లాలకు శ్రీ విజయ భాస్కరరెడ్డిగారిని వేశారు ఈ నియామకాలతో కాంగ్రెస్ ఐక్యతతో సమానంగా బలం పుంజుకుంటుందనే ఆశించాలి!

సభల్లో రామారావును తిట్టడంతప్పితే తెలుగుదేశం ప్రభుత్వవిధానాలు, ముఖ్యమంత్రి రామారావు నిరంకుశ ధోరణి రాష్ట్రాభివృద్ధికి ఎట్లా విఘాతంగావుంటేది; రామారావు బూటకంపులతో ప్రజలను ఎట్లా మోసంచేస్తుంటేది; వివిధరంగాలలో ప్రభుత్వ విఫలతలను స్పష్టమైన ఉదాహరణలతో, సాక్ష్యాలతో, ఎప్పటికప్పుడు తయారుచేసి రాష్ట్రంలోని కాంగ్రెస్‌వాదులకు అందించడానికి ప్రదేశ్ కాంగ్రెస్ కార్యాలయంలో ఒక పరిశోధనా విభాగాన్ని ఏర్పాటు చేయలేకుండా వున్నారు పెద్దలు! కాంగ్రెస్ నాయకులకు పూరిదంపుడు వుపన్యాసం తప్ప గ్రామస్థాయి కాంగ్రెస్ అభిమానులకు కూడా వివిధ సమస్యలపై కాంగ్రెస్ విధానమేమిటో, సంస్థపైవచ్చే విమర్శలకు సమాధానాలేమిటో తెలియజెప్పే ఏర్పాటుచేయడం చేతగాదు. ఈవిషయంలో కమ్యూనిస్టుపార్టీలను, బి. జె. పి. ని చూసి నేర్చుకోనైనా నేర్చుకోరు. వేదిక వాగుడుకాకుండా, రామారావు మాటలకు చేతలకువుండే అఘాతాన్ని కరపత్రాలవంటి సాహిత్యంద్వారా, సభల ద్వారా ప్రజల మనసులకు తీసుకొనిపోయి వుంటే, ఘోరమైన తప్పులుచేస్తూ మరానా ప్రజానాయకుడుగా రామారావు ఈనాటి వరకు చెల్లుబడి అయివుండేవాడుకాదు, ఇప్పటికైనా పిసిసి కార్యాలయంలో 'రిసెర్చి సెల్'ను ప్రారంభించ వాదపటిమతో తెలుగుదేశాన్ని, ముఖ్యమంత్రి రామారావును ఎదుర్కొనే ప్రయత్నం చేయండి!

దొడ్ల భాస్కరరెడ్డి తనయుడి దుర్మరణం

గూడూరు మైకా సంపన్నుడు, పరిశ్రమల రంగంలోనూ రాణింపుకువచ్చిన సహృదయుడు శ్రీ దొడ్ల భాస్కరరెడ్డి కుమారుడు అనూప్‌కుమార్‌రెడ్డి (27) 19 తేది వేకువజామున దుర్మరణంపాలైనాడు. అనూప్‌కుమార్ రెడ్డి విశాఖపట్నంలో వ్యాపారం చేస్తున్నాడట. 18 తేది మధ్యాహ్నం వారు విశాఖపట్నంనుంచి మారుతి కారులో నెల్లూరుకు బయలుదేరారట, తానే స్వంతంగా డ్రైవ్‌చేస్తుండినాడట. వేకువజామున 3 గంటలసమయంలో కారు తిమ్మపాలెంకు 4 కిలోమీటర్లదూరంలో వున్న వ్వుడు ఊగువచ్చి, కారు అదుపుతప్పి రోడ్డుపక్కనేవున్న ఒక కరెంటు స్తంభానికి గుద్దుకున్నదట, స్టీరింగ్ పొడుచుకొనివచ్చి అనూప్‌కుమార్‌రెడ్డికి వళ్ళంతా గాయాలు తగిలాయట.

ప్రక్కనేవున్న అయన భార్య సమయానికి దెబ్బ ప్రక్కలెక్కడా మనిషితోడు కన్పించకపోయేసరికి వేరే బస్సు ఎక్కి నెల్లూరువచ్చి తమవారికి విషయం తెలియజేసిందట. అప్పుడు వారు వెళ్ళి, అనూప్‌కుమార్‌ను కారులో ఎక్కించుకుని వచ్చి రామచంద్రారెడ్డి ఆస్పత్రిలో చూపితే లాభంలేదన్నారట. మద్రాసుకు తీసుకవెళ్తున్నప్పుడు గుమ్మడిపూడి దగ్గర కారులోనే ప్రాణంపోయిందట పాపం!

అయన భార్య సుమన (20) శ్రీనివాస మహల్ రాజయ్య సోదరుడు శ్రీ సోమిరెడ్డి రాధాకృష్ణారెడ్డి కుమార్తె. అంతకు క్రితం రోజే అమెసోదరి నెల్లూరులో మరణిస్తే హడావుడిగా బయల్దేరి వస్తుండినారట. మొదట మద్రాసువరకు విమానంలో రావాలనుకొని, తర్వాత ఎందుకనో కారులో బయల్దేరారట. అంతరిస్సా మారుతికారులో అన్నివందల కిలోమీటర్ల ప్రయాణం పెండుకు తలపెట్టారో, డ్రైవరులేకుండా ఎందుకు వచ్చారో కాని, చేదుగా మృత్యుదేవత ఒడిలో వాలిపోయారు.

దొడ్ల భాస్కరరెడ్డికి అనూప్ కుమార్ ఒక్కడే కుమారుడు. వారికోడలికి అవధులేవు. ఆ కుటుంబీకులకు మా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాము.

నీటిసరఫరా

నెల్లూరు టౌనులోని అన్నిప్రాంతాలను ఉదయం 4 నుండి 6 గంటల వరకు; సాయంత్రం 6-30 నుంచి 8-30 వరకు నీటి సరఫరా వుంటుందని; విద్యుచ్ఛక్తి సరఫరా కోతలనుబట్టి నీటిసరఫరా వేళలు ఈ విధంగా నిర్ణయించవలసి వచ్చిందని కమీషనర్ శ్రీ ఎస్. ఎ. సత్తార్ తెలియజేస్తున్నారు.

ఇంజనీరింగ్ విద్యార్థి ఆత్మహత్య?

మైపాడు-కాకుటూరు సుబ్బారెడ్డి కుమారుడు, తిరుపతి ఇంజనీరింగ్ కాలేజి రెండవ సంవత్సరం విద్యార్థి వేణుమాధవరెడ్డి(20) హఠాత్తుగా మరణించాడట. ఆత్మహత్యని వదంతి. ఆ లేతహృదయాన్ని ఏదుస్సంఘటన గాయపరచిందో పాపం!

-కొరవ 6వ పేజీలో

డ్రెయినేజి పన్ను, అదనపు నీటితీర్వా-హైకోర్టు స్టే

నెల్లూరు జిల్లాలో డ్రెయినేజ్ సెస్సు, అదనపు నీటితీర్వా వసూళ్ళను నిలుపుదలచేస్తూ, హైకోర్టు 17 తేది స్టే ఇచ్చింది.

జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు శ్రీ పి.సి. రెడ్డి, సూరంపాటి వెంకారెడ్డి గారలు వేసిన రిట్ పిటిషన్‌పై న్యాయమూర్తులు శ్రీ సీతారామరెడ్డి శ్రీ రామస్వామి పైస్టే ఉత్తరువు మంజూరు చేశారు.

రైతులపక్షంగా అడ్వొకేట్ శ్రీ ఎం.వి. రమణారెడ్డి వాదించాడు. జిల్లా రైతాంగానికి ఇది మహోపకారం.

బాడుగకు ఇవ్వబడును

బ్యాంకులకు, ఆఫీసులకు, షాపులకు గోడౌనులకు మరియు ఇంటి వసతిగల పరిసరములు. సంప్రదించండి.

ఉమా ప్రింటర్స్
సుబేదారుపేట రోడ్, నెల్లూరు
ఫోన్ నం. 6750



Phone: 4644 / 5967

Infant Jesus JUNIOR COLLEGE

KONDAYAPALEM (PO),
NELLORE. 524004.

Residential and Non-Residential CO-EDUCATION

(ENGLISH MEDIUM ONLY)

1. Syllabi approved by the Board of Intermediate studies-Hyderabad-A. P. will be followed.
2. Subject groups :-
   a) Maths, Physics and Chemistry.
   b) Biology, Physics and Chemistry.
3. Strength will be limited to 40 students per section.
4. Training will be given for Medical and Engineering Entrance Examinations also later.
5. Application and prospectus can be had from our office from 27th May onwards.
6. Junior Inter Classes would commence on Thursday the 21st July 1988.

For Further details Contact,
PRINCIPAL,
INFANT JESUS PUBLIC SCHOOL, NELLORE-4.

A Company Manufacturing Disposable Baby Hugs, Baby Nappies, Sanitary Napkins on Automatic Imported Machines First time in India.

NEEDS

SALES REPRESENTATIVES :
Based at NELLORE.

The incumbent should be smart, result-oriented youngmen with a minimum of 2 to 3 years experience in consumer or Medical market.
Please apply with full bio-data immediately to :

SRAVYA Enterprises
16/1200 Kasturidevi Nagar
Nellore 524 001.
Ph. 4514 (p.p) or 5041 (p.p)

• నిర్యాణము •



మా తండ్రి

ముంగర రామచంద్రారెడ్డిగారు

గిరిజా టాకీస్-బుచ్చిరెడ్డిపాళెం

12-5-88 తేది గురువారం బుచ్చిరెడ్డిపాళెంలో స్వర్గస్థులైనారు. వారి కర్మక్రతువులు

25-5-88 తేది బుధవారం శిలాప్రతిష్ఠ

26-5-88 తేది గురువారం శిలోద్వాసన

బుచ్చిరెడ్డిపాళెంలో మా స్వగృహమున జరుగును. బంధుమిత్రులు తెలియగోరుచాము.

బాలశంకర రెడ్డి, సదాశివరెడ్డి, విశ్వనాథరెడ్డి
శివకుమార్ రెడ్డి, రామలింగారెడ్డి, అన్నపూర్ణ

కోడళ్ళు—అల్లుళ్ళు

సుజాతమ్మ, వనజ, వెంకటసుబ్బమ్మ,
ప్రత్యూషమ్మ, శైలజ, ఎం.సి. కుమారస్వామి

మనుమళ్ళు—మనుమరాళ్ళు

జమీన్ రైతు చందా

సంవత్సర చందా రూ. 30-00
ఆరునెలలకు .. 28.00
విడి ప్రతి ఒక్క రూపాయి

ఇల్లు స్థలం అమ్మకం

నెల్లూరు వర్ల ప్లిబ్లి [illegible] సెంటు నెం. [illegible] రోడ్డుకు సమీపంలో 33½ అం. అందులో పూరిల్లు, బావి, [illegible] అమ్మబడును. [illegible] అమ్మబడును.

పెటుగుపల్లి శ్రీనివాసులు
చంద్రశేఖరనగరు, నెల్లూరు-4

ఇల్లు బాడుగకు

నెల్లూరు చంద్రశేఖర నగర్‌లో ఇండి పెండెంట్ హౌస్ అన్ని వసతులతో ఇవ్వబడును. వివరాలకు :

పి. భవానిప్రసాద్
C/o IFFCO
16/196 వెంకట్రామాపురం నెల్లూరు
ఫోన్ : 7187 పిపి

మోటార్ యాక్సిడెంట్స్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ కోర్టు నెల్లూరు

O. P. No. 597/87

శ్రీ కావరి పూర్ణానంద గ్లాస్ పాలిషింగ్ ఇండస్ట్రీస్, చెముడుగుంట, నెల్లూరు రెప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్ట్‌నర్ మాదాల ప్రియానందం -పిటిషనర్

To

వి. [illegible] S/O. [illegible]
88, వెంకటస్వామి స్ట్రీట్, [illegible]
సేలం-9 తమిళనాడు -రెస్పాండెంట్

పై నంబరు దావాలో పిటిషనర్లు నష్ట పరిహారం కోరి మీపై దావా చేసినందున మీకు నోటీసు నిమిత్తం 6-6-1988 తేదీకి వాయిదా వేయబడియున్నది. ఆ రోజు ఉదయం 10-30 గం. స్వయముగాలేక వకీలుద్వారాగాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

-పి. వి. సుధాకరరావు
పిటిషనరు అడ్వొకేటు

అడ్రసు మార్పు గమనిక

ఈ వారం జమీన్ రైతులో ప్రొద్దుటూరు పుష్ప [illegible] ప్రకటనలో 'హిందూస్తాన్ లీవర్' వారి సేల్స్ ఆఫీసర్ వారి చిరునామా సింహపురి హోటల్‌కు బదులు [illegible] ఇంటర్నేషనల్‌గా మార్చును రైతు పాఠకులు గమనించ ప్రార్థన.

మీ సర్టిఫికేట్లు, డాక్యుమెంట్లు బ్లూ ప్రింట్‌లు వగైరాలను మీరు ఇచ్చినవెంటనే మా

ఆటో జెరాక్స్‌నందు

విద్యుత్ సరఫరా అంతరాయం యేర్పడినప్పటికి, జనరేటరు సౌకర్యముతో ప్రింట్లు సకాలములో పూర్తిచేసి ఇవ్వగలము.

ఆటో జెరాక్స్

రాధా థియేటర్ ఎదురు-నెల్లూరు
గ్రామ్స్ : జెరాక్స్ ఫోన్ : 8849

సోమశిల

(మొదటి పేజీ తరువాయి)

కట్టించుకునేవారు లేక పోవటం [illegible] విధ్వంసం [illegible] అంచనవేస్తున్నారు. అసలే నిధులు లేక, వున్నవి చాలక అస్తుబిస్తుగా నిర్మింపబడుతున్న సోమశిలవంటి భారీ ప్రాజెక్టులు కూడా అధికార్ల అవినీతికి బలై పోవడం, వున్న కొంచెం నిధులు కూడా దుర్వినియోగమైపోవడం అన్యాయం.

సోమశిల ప్రాజెక్టు మెకానికల్ డివిజన్కు సంబంధించి మరొకరకమైన వింత కోణంకూడా విన్పడుతూంది. ఈ డివిజన్‌కు కోట్లరూపాయల విలువచేసే ప్రొక్లయిన్లు, బుల్‌డోజర్లు, లారీలు, టిప్పర్లు వున్నాయి. వీటన్నింటికీ డ్రైవర్లు, మెకానిక్‌లు తదితర సిబ్బంది వున్నారు. దాదాపు 400 మంది ఎన్.ఎం.ఆర్. లుకూడా పనిచేస్తున్నారట. కేవలం డ్రైవర్లు, మెకానిక్‌లకే నెలకు 3 లక్షల రూపాయల జీతం చెల్లిస్తున్నారట. అయితే ఈ వాహనాలు, యంత్రాలు, పరికరాలు అన్నీ నెలలతరబడి తుప్పుపట్టిపోతున్నాయట. ఒక్క ప్రొక్లయినరుకూడా ప్రాజెక్టు నిర్మాణానికి వాడటంలేదని, ప్రైవేటు కాంట్రాక్టర్లకుచెందిన వాహనాలకుమాత్రం రోజూ లక్షలాది రూపాయల బాడుగచెల్లించి పనిచేయిస్తున్నారని తెలుస్తోంది. అప్పుడప్పుడూ ప్రాజెక్టు వాహనాలను ప్రైవేట్ కాంట్రాక్టర్లు తీసుకుంటున్నా రోజుకు గంటా, రెండుగంటలకు మించి పనిచేయనట్లు రికార్డుచేస్తున్నారట. అనధికారికంగామాత్రం రోజూ పదెనిమిది గంటలకు మించి వాటిని వాడుతారట. సాధారణంగా ప్రొక్లయినరుకు గంటకు వెయ్యిరూపాయలవరకు బాడుగ నిర్ణయమై వుంటుంది. అంటే ఒక్కొక్క యంత్రం పైనే రోజుకు ప్రభుత్వానికి పదారువేల రూపాయల ఆదాయంరాకుండా పోతున్నదన్నమాట. వందలసంఖ్యలోవున్న లారీలు టిప్పర్ల సంగతి చెప్పనే అవసరంలేదు.

మొత్తంమీద సోమశిల ప్రాజెక్టులో లక్షలాది రూపాయల ప్రజాధనం నిత్యం ఇంజనీర్ల అలసత్వంవల్ల దుర్వినియోగమై పోతూంది. ఉన్నతాధికార్లు జోక్యంచేసుకొని ఈ దోపిడీని అరికట్టకుంటే ప్రాజెక్టు పనే కుంటుపడిపోతుంది. ★

వచ్చిన ప్రకటనకు రైతాంగం ఎంతో సంతోషించింది; కాని తమ ప్రాంతం రైతులు నిల్లులుచెల్లించలేకే సర్‌చార్జితోట కష్టపడుతున్నారని అధికార్లు నిర్ధారిస్తున్నారని; సర్‌చార్జి రద్దుచేయునట్లు తమకు ఉత్తరువులు రాలేదని వారు చెప్తున్నారని వెంటనే ఉత్తరువులు జారీచేయవలసిందిగా కోట యువమోర్చా అధ్యక్షులు శ్రీ పెళ్లేటి గోపాలరెడ్డి విజ్ఞప్తిచేస్తున్నారు.

చాలా విషయాల్లో ప్రభుత్వ ప్రకటనలు చూచి రైతులు ఈవిధంగా భ్రమ పడవలసివస్తున్నది. మాటకు చేతకు పొంతన లేకుండడం లేదు, సర్‌చార్జి రద్దు విషయంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధివుంటే వెంటనే ఆదేశాలు ఇవ్వవచ్చు.

అధికారపర్వం

జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ శ్రీ సత్యనారాయణమూర్తిని కాకినాడకు, అక్కడనుంచి శ్రీ వి. కృష్ణమూర్తిని నెల్లూరుకు బదిలీ చేశారు.

* * *

జిల్లా వెనుకబడినతరగతుల సేవా సహకార సంఘం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ టి. ప్రసాదరావును మహబూబ్ నగర్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో శ్రీ వి. సుబ్రహ్మణ్యంను ఇన్‌చార్జిగా నియమించారు.

* * *

జిల్లా ప్రజాపరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసరుగా అనంతపురం డి.ఆర్.డి.ఎ. ప్రాజెక్ట్ డైరెక్టరు, ఐ ఎ ఎస్ అధికారి శ్రీ వి. పి. రోశయ్యను నియమించారు. ఈ పదవి చాలాకాలంనుంచి ఖాళీగా వుంది.

* * *

జిల్లా ప్రజాపరిషత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ సుబ్రహ్మణ్యంరెడ్డిని మెదక్‌కు బదలీచేశారు. ఆయన సెలవుపెట్టి వెళ్ళిపోయారట. శ్రీ బంగారయ్య ఇప్పుడు ఇన్‌ఛార్జిగావున్నారట. ఇదివరకు ఇక్కడే పనిచేసి వెళ్ళిన శ్రీ భాస్కరరావును కొత్తగా నియమించనున్నారని తెలుస్తున్నది.

o o o

కలెక్టరేట్ హుజూరీ శిరస్తదారుగా పొదలకూరు ఎం ఆర్ ఒ శ్రీ లక్ష్మీకాంతం ఛార్జితీసుకున్నారు.

ఆర్టీసీ వివరణ

నెల్లూరు ఆర్టీసి ఉద్యోగ నియామకాలలో అవకతవకలు జరిగాయని, అవినీతికి ఆస్కారం ఏర్పడిందని గత వారం వ్రాసిన వార్తపై డివిజనల్ మేనేజర్ శ్రీ జయశంకర్ ప్రసాద్ ఒక సుదీర్ఘ వివరణ పంపారు. 66 మంది మెకానిక్‌లు, 72 మంది పెయింటర్లు, ఎలక్ట్రీషియన్లవంటి అభ్యర్థులను ఎంపికచేసి, వారందరికీ ట్రేడ్ టెస్ట్ పెట్టి, అందులో ఉత్తీర్ణులైన వారికి మాత్రమే ఉద్యోగాలిచ్చామని; ఇంటర్వ్యూలకు రానివారినెవరినీ నియమించలేదని ఈ నియామకాలలో ఎక్కడా అవినీతి, అవకతవకలు లేవని ఆయన చెప్పారు.

ఇదే నిజమైతే, మంచిదే కదా!

కరతుమ్మ నరకివేత

[illegible] మండలం [illegible] గ్రామంలో శ్రీ లింగారెడ్డి రాధాకృష్ణారెడ్డి ప్రభుత్వ స్థలంలోని కరతుమ్మ చెట్లు దొంగలను అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడ్డారని పోయినవారం మేము వ్రాసినవార్త సరి కాదని రాధాకృష్ణారెడ్డి తెలియజేస్తున్నారు. తనకు ఆ దొంగ రవాణాకు ఏ సంబంధం లేదని ఆయన తెలిపారు.

మరణాలు

విశాలాన్నదాతగా కీర్తిగడించిన [illegible]

నెల్లూరు ముచ్చట్లు

(5వ పేజీ తరువాయి)

రమణయ్యకు మంచిపదవి

మొన్నటివరకు తెలుగుదేశంపార్టీ జిల్లా కన్వీనరుగా వుండిన శ్రీ గంగినేని రమణయ్యనాయుడు స్పిన్నింగ్‌మిల్ చేర్మన్‌గా నియమింపబడినారు. స్పిన్నింగ్ మిల్లు పుట్టినప్పటినుండి చేనేతేతరులుస్తుడు ఆ పదవికి నియమింపబడడం ఇదే ప్రథమ మనుకుంటాము. ఇదిమంచిసాంప్రదాయం.

వడ్డించేవాడు మనవాడైతే పంక్తిలో కొస కూచుంటేమాత్రమేమి? రమణయ్య నాయుడుకు మంచి పదవి లభించింది.

మన సామంతు సుబ్బారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఒల్లిపదవ ని నమ్ముకోకుండా తెలుగుదేశంలోనైనా వుండివుంటే శ్రమలేకుండా చక్కెర ఫ్యాక్టరీ చేర్మన్ పదవి లభించి వుండేదిగదా! ఇంతకూ మన సామంతు సోదరుడు శివయ్య సైనికుడా, స్వతంత్రుడా, లేక అనిర్ణయ అయోమయావస్థలో వున్నాడా?

సర్‌చార్జి రద్దుకు ఉత్తరువులు రాలేదా?

విద్యుచ్ఛక్తి బకాయీలు [illegible] అధరు లోగా చెల్లిస్తే సర్‌చార్జి తొలగించేయబడు తుందని ముఖ్యమంత్రి శ్రీ రామారావు

పట్టీయ చొర్ల [illegible] కుమార్తెను పిఠాపురానికి [illegible] లో స్థిరపడిన కామరెడ్డి [illegible] శ్రీ మంగళ రామచంద్రారెడ్డి (76) 12 తేది కాలధర్మం చెందారు. ఆయనకు భార్య, ఐదుగురు కుమారులు, ఒక కుమార్తె వున్నారు.

రామచంద్రారెడ్డిగారు విచారకరమైన [illegible], వున్నతోకు తెలియని పెద్దమనిషి. ఇర్పిలో మొట్టమొదటి సినిమాహాలు ''గిరిజా టాకీస్'' నిర్మించింది ఆయనే. రామచంద్రారెడ్డిగారి కుటుంబానికి మా సానుభూతి.

* * *

వెంకటగిరి పాతకాంగ్రెస్‌వాది, జమీన్ రైతుకోకమ సహాయకారి అయిన శ్రీ పొట్టి మురార్జలుగారి సుబ్బరామయ్య (86) 15 తేది దివంగతులైనారు.

అన్నాత్రంత్ర్య సమరయోధుని మరణానికి శ్రీ కె. ఎల్. నారాయణరావు సానుభూతిని మా సంతాపాన్ని తెలియజేస్తున్నాము.

నీటిమట్టం

కనిగిరి రిజర్వాయరు	..	19.8 అ.
నెల్లూరు చెరువు		12.2 అ.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి	1800.00
ఐ. ఆర్. 20		1660.00
సువాన్నలు		1600.00
మసూరి		2000.00
పెసలు 100 కె.జి.	660 నుండి	680.00
మినుములు ,,	460 నుండి	470.00
పిల్లి పెసలు	,,	346.00
ఉలవలు	,,	182.00
వేరుసెనగకాయ 40 కిలోలు		220.00

(పుట్టి షుమారు రూ 2500.00)

శుచికి - రుచికి - శుభ్రతకు

నీలిమ రెస్టారెంట్

శాకాహార, మాంసాహార భోజనం

నర్తకి బార్ & రెస్టారెంట్

(పేడమైన) రూఫ్‌గార్డెన్ సర్వీస్ కలదు.
ఆర్. సి. సెంటరు - నెల్లూరు

విక్రయానికి ఇల్లు-ఇండ్లస్థలాలు-మెట్టభూములు

1) కావలి టవునులో కసుమర్తివారి వీధిలోని 77 అంకణముల స్థలము అందు సర్వ సౌకర్య సమన్వితముగ కట్టబడిన 44 అంకణముల మిద్దె యిల్లు 2) కావలి అమెరికన్ కాన్వెంట్ స్కూలుకు ఉత్తరంగా వున్న 410 అంకణముల ఇండ్ల స్థలము 3) జమ్ములపాళెం వద్ద కావలి కాలువ పారుదలతో మాగాణి చేసుకొనుటకు వీలైన 80 ఎకరాలు మెట్ట విక్రయించుటకు నిర్ణయింపబడినది. వివరములకు.

కసుమర్తి సరస్వతమ్మ
10-14-5 కసుమర్తివారి వీధి. కావలి

కావలెను సరిగా 3 సం॥కు కాపుకు వచ్చు పొట్టి (Dwarf) మరియు హైబ్రిడ్ కొబ్బరిమొక్కలు, కొబ్బరి తోపులు వేయుటకు తోటల్లో పెంచుకొనుటకు, ఆర్డర్లు బుక్‌చేయుటకు సేల్ ఏజంట్లు కావలెను. అభ్యర్థులు 10వ తరగతి చదివి వుండవలెను. జీతము నెలకు రు. 250/-లు రోజూ బత్తా 7/-లు (నెలకు రు. 210/-) మొత్తము నెలకు రు. 460/-లు అభ్యర్థులు స్వయముగా ఈ క్రిందివారిని 10 రోజుల లోగా కలుసుకొనవలెను. ఎన్. మాల్యాద్రి. B. Sc. (Ag.) Dy. Director (Retd) 11-27-14 రామ్మూర్తిపేట, కావలి నెల్లూరుజిల్లా.

MODERN SCHOOL

SRINIVASA AGRAHARAM
NELLORE.
Phone : 7788

I. C. S. E. SYLLABUS

Admissions for play class to VII std. started
High standard of education is assured.
Van facility is available. Seats are limited

Our future plans :

Affiliation to council for the Indian school certificate examinations, New Delhi. (under process) Planning to construct our school building in 1989-'90 with all facilities like play ground, garden, laboratory, library, video and audio equipments, computer systems for all classes and other activities.

Planning to extend the classes up to X std.

CORRESPONDENT

Office working hours : 9 A M - 11 A M
on all days except Saturdays and Sundays.

చిరంజీవికి విషం-నిజమా? నాటకమేనా?

"ఇది కొందరు అభిమానుల నిర్వాకం!"
"ఒట్టి పబ్లిసిటీ స్టంట్!"
"చిత్ర పబ్లిసిటీ కోసం ఇదంతా."
"కొందరు గిట్టనివాళ్ళ చేష్ట."
"అబ్బే... అలా ఏమీ లేదు."
"ఇది అభిమానుల వెర్రి పైత్యం."

"అభిమానం హద్దుమీరితే ఇలాగే!"

ఇలా మే 10 వ తారీకు జరిగిన సంఘటన మద్రాసు కేసినోర్స్ హైరోడ్‌లో హీరో చిరంజీవికి ఒక అభిమాని బర్త్‌డే కేక్ తిని పించడానికి చేసిన విఫలయత్నం గురించి పలురకాలుగా అనుకుంటున్నారు.

షూటింగ్ లొకేషన్‌కు బస్సులో వచ్చిన ఓ అభిమాని తిన్నగా చిరంజీవి దగ్గరికి చేరుకుని, "ఈవేళ నా పుట్టినరోజు. నా బర్త్‌డే కేక్‌ను తినాలి." అంటూ బలవంతంగా చిరంజీవి నోట్లో కేక్ ముక్కను పెట్టడానికి ప్రయత్నించగా చిరంజీవి వారించాడు. అంతవరకు నిజమే. ఆ తర్వాత ఆ కేక్ కింద పడగా అందులో ఓ మత్తుమందు పొట్లాం కనిపించిందని చెప్పడం వరకు అభూతకల్పనే అంటున్నారు. ఆ సమయంలో అక్కడున్న కొందరు. ఆ కేక్ ఇచ్చినట్లు చెప్పబడుతున్న తిరుపతి వాస్తవ్యుడు కోటేశ్వరరావును వెంటనే పోలీసులకు అప్పగించాలని అంటున్నారు. కాని, పోలీసులను విచారిస్తే, అలాంటి ఫిర్యాదు ఏదీ తమకు వచ్చినట్లు లేదంటున్నారు.

మొత్తంమీద ఈ విషయం ఎంతో సంచలనం కలిగించింది. విపరీతంగావచ్చే అభిమానుల తాకిడిని చిరంజీవి తప్పించడానికి ఇలా ఎత్తుగడా లేక ప్రజలలో విపరీతమైన క్రేజ్ వున్న చిరంజీవి దిష్టి పరిహారార్థం ఇలా ప్రచారం చేస్తున్నట్లా?

ఏ నటుడికైనా మార్కెట్ లేనప్పుడు ఇలాంటి స్టంట్లు వేయడం సహజం. కాని, చిరంజీవి విషయంలో ఇంతటి అతిశయం ఎందుకు జరగవలసివచ్చిందో ఎవరికీ అంతు బట్టడంలేదు.

ఏది ఏలావున్నా మూర్ఖపు అభిమానులను దగ్గరికి రాకుండా చూసుకోవలసిన బాధ్యత చిరంజీవిమీద కూడా ఎంతోవుంది. అభిమానులను అదుపు చేయవలసినబాధ్యత వారిది కూడాను.

మొత్తంమీద 'యముడికి మొగుడు' చిరంజీవి-చిరంజీవే!

మద్రాసు సినిమా వార్తలు

"సగటుమనిషి"

స్వర్గీయ టి. కృష్ణ అనుచరుడు, అభిమాని అయిన నెల్లూరీయుడు ముల్పూరి సుబ్బయ్య ఆయన బాటలోనే నడుస్తూ ఇటు ప్రయోజనాత్మకంగా అటు వ్యాపారపరంగానూ అందరూమెచ్చే చిత్రాలు డైరెక్ట్ చేస్తూ, మంచి పేరుతెచ్చుకున్నారు. టి. కృష్ణ మెమోరియల్ పిక్చర్స్‌వారు ఈయన దర్శకత్వంలో "సగటుమనిషి" అనే చిత్రాన్ని నిర్మించారు. ఇదిసగటు మనిషి జీవితానికి అద్దం పట్టే చిత్రం. ప్రస్తుతపరిస్థితిలో 'సగటుమనిషి' సమాజపరంగా ఎలాంటి ఒత్తిడికి గురవుతున్నాడో, దీనికి పరిష్కారమార్గం ఏమిటో తెలిపే చిత్రం. చంద్రమోహన్, వేలు, రాళ్ళపల్లి, చలపతిరావు, ప్రదీప్‌శక్తి, నర్రా, సాయికుమార్, చిట్టిబాబు, పొట్టి ప్రసాద్, ఎం. వి. కోటేశ్వరరావు, గరగ వెంకట్రావు, కల్పన, సీత, నిర్మల, మమత, వెన్నెల, జయశీల, కె. వి. లక్ష్మి నటించారు. నిర్మాత: ఎం.నాగేశ్వరరావు.

తెలుగులో విసు, మౌళి

కుటుంబగాథలను తెరకెక్కించడంలో తమిళదర్శకులు విసు, మౌళి అగ్రగణ్యులు. వీరి తమిళచిత్రాలెన్నో తెలు

—తరువాయి 10 వ పేజీలో



"మురళీకృష్ణుడు" అక్కినేని నాగార్జున

చక్కటి ప్రేమ కథను చిక్కిరి బిక్కిరి చేశారు

ప్రేమ కిరీటం

చిత్ర సమీక్ష

★

గిద్దలూరు గోపాలరావు

పంచికథతో ఇమిడిన నవలలను సినిమాలుగా నిర్మించే నిర్మాతలు, దర్శకులు అరాకొరా వున్నారు. నవలలోని అక్షర రూపాన్ని చక్కని దృశ్య కావ్యంగా మలచి, భావమాధుర్యానికి సమగ్రమైన సన్నివేశ స్ఫూర్తినికూర్చే దర్శకులు ఈనాడు లేరనే చెప్పాలి.

ఇతర భాషలవారు నమిలి ఉమ్మివేసిన ఎంగిలి పదార్థాలను ఏరి ఆతురతతో కూర్చి సినిమాలు వాయు మనోవేగాలతో తయారుచేసే ఈనాటి దౌర్భాగ్యపు వాతావరణంలో యద్దనపూడి ప్రభావతి, పాకలపాటి విజయలక్ష్మి వ్రాసిన నవలను "ప్రేమ కిరీటం" చిత్రంగా నిర్మించటం మెచ్చుకోదగ్గ విషయం. నవలలోని కథను చాలా వరకు యథాతథంగా తెరకెక్కించారు. కాని నవల చదువుతున్నప్పుడు కలిగే ఆసక్తి చిత్రం చూస్తున్నప్పుడు కలిగించలేదు.

ఈనాడు తెలుగు సినిమాలను ఉద్దేశంగా వుంచుకొని ఎన్నో చిత్ర నవలలు వస్తున్నాయి. ఈ నవల అందుకు భిన్నంగా వుంది. ఇందులో యువతీయువకుల ప్రేమకు ప్రాముఖ్యత ఇవ్వబడింది. ఈ ప్రేమికుల చక్కని మలుపులు తిరుగుతుంది. ఈ నవలలో మొగ్గతొడిగిన ప్రేమ వుంది, భగ్న ప్రేమవుంది. గుండెల సవ్వడి వుంది, మూగవేదనవుంది, ప్రేమత్యాగం వుంది. వీటిని దర్శకుడు టి. రామ్మోహనరావు సక్రమమార్గంలో వాడుకోలేకపోయాడు. అందువల్ల చిత్రంలో సన్నివేశాల బిగువు సడలిపోయింది. చిత్రమంతా ఒక సరళరేఖలా సాగింది.

అభిషేక్ (కళ్యాణ చక్రవర్తి) రాధిక (ఖుష్బూ) ప్రేమిస్తారు, పెళ్ళి చేసుకోవాలనుకుంటారు. ఇది అతని తల్లి దండ్రులకు (షావుకారు జానకి, జగ్గయ్య) ఇష్టంలేదు. తల్లి దండ్రుల కోరికమేరకు అభిషేక్, రంజితను (అశ్విని) పెళ్ళి చూపులు చూచేందుకు పోతాడు. రంజిత, రాధిక చిన్ననాటినుంచి అక్కచెల్లెళ్ళుగా పెరుగుతారు. రంజిత చదువుకునేరోజుల్లో రాజాను (మురళీమోహన్) ప్రేమించి తండ్రికి తెలియకుండా ఒక గుడిలో పెళ్ళి చేసుకుంటుంది. ఇది రహస్యంగా వుండిపోతుంది. రాజా మిలటరీ ఆఫీసరుగా పనిచేస్తూ చనిపోయాడని రంజితకు తెలుస్తుంది. ఒకసారి వివాహమాడిన రంజిత తాను అభిషేక్‌ను వివాహమాడేందుకు నిరాకరిస్తుంది. ఆమెను ఒప్పించేబాధ్యత రాధికమీద పడుతుంది. రాధిక, రంజితకోసం తన ప్రేమను త్యాగం చేసేందుకు సిద్ధపడుతుంది. కాని అభిషేక్ రాధికనుతప్ప మరెవ్వరినీ పెళ్ళిచేసుకోనని పట్టుబట్టాతు. ఆమెను తీసుకపోయి దేవాలయంలో పెళ్ళిచేసుకోవాలని చేసిన ప్రయత్నంలో కారు ప్రమాదం జరుగుతుంది. అభిషేక్ గాయపడతాడు. రాధిక కనిపించదు. దాంతో రాధిక చనిపోయిందని నిర్ణయించుకుంటారు. తల్లిదండ్రుల బలవంతంమీద అభిషేక్ వివాహం రంజితతో నిర్ణయమవుతుంది. రంజిత విషంత్రాగి పెళ్ళిపీటలమీదికి వస్తుంది. చనిపోయాడనుకున్న రాజా నిజంగా చనిపోలేదు. అలాగే చనిపోయిందనుకున్న రాధికా చనిపోలేదు. రాధికను రాజా కాపాడుతాడు. అభిషేక్, రంజితల వివాహ విషయం పత్రికలో చూచిన రాజా, రాధికలు పెళ్ళిస్థలానికి బయలుదేరుతారు. మొదటినుంచి రాధికపై

—తరువాయి 9వ పేజీలో

స్థలం అమ్మబడును

నెల్లూరుకు 1½ కి. మీ. దూరములో మదర్ మీరా హాస్పిటల్స్ ఎదురు నెల్లూరు సెంట్రల్ స్కూలు ప్రక్కన 8½ ఎకరముల విస్తీర్ణముగల ఒకే ప్లాటు మొత్తముగా అమ్మబడును.

వివరములకు : కె. శ్రీనివాసులురెడ్డి
(హోటల్ అనురాగ్ ప్రక్కన)
నెల్లూరు ఫోన్ : 4854


తమిళుల కరుణ కోసం తెలుగు తారల తాపత్రయం

తమిళచిత్రాలద్వారా సినిమారంగానికి పరిచయమైన రాధిక, రాధ జీవితలాంటి తారలు తెలుగుచిత్రాలలో బిజీ అయ్యాక "నాకు తెలుగుచిత్రాలలో నటించడమంటేనే ఇష్టం. తెలుగుచిత్రాలలో చక్కని పాత్రలుంటాయి. నిర్మాతలు సకాలానికి పారితోషికం చెల్లిస్తుంటారు. తమిళ చిత్రాలు ఓవర్గతిగా తయారవవు" అంటూ తెలుగు సినిమా పత్రికలకిచ్చే ఇంటర్వ్యూలలో చెబుతూవచ్చారు. ఇటీవల కొందరు హీరోలు హైద్రాబాదుకు మకాం మారుస్తున్నట్లు ప్రకటించగానే ఈ తారలు ఆందోళనలో పడ్డారు. ఇక తమకు తమిళ

కథ అడ్డం తిరిగింది!

చిత్రాలేగతి అనుకున్నట్లుంది. అందుకని మళ్ళీ తమిళ మార్కెట్‌ను పట్టుకోవడం కోసం ప్లేటుఫిరాయించేస్తున్నారు. "తమిళ

-తరువాయి 9 పేజీలో



AVAILABLE IN WHITE, OASIS GREEN, LIGHT BLUE & BUFF COLOURS

HALLWYN

2000 SL REFRIGERATORS

SALES & SERVICE

BABU ELETRONICS

Kapu Street, NELLORE Ph.: 4212.

జమీన్ రైతు చందా

సంవత్సరం చందా	రూ. 60.00
అర్ధసంవత్సరం	,, 30.00

విశ్వసనీయ ఏజెంట్లు కావలెను

పరిచయం

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో వ్యాపారం రీత్యా గ్రంథ విక్రయాధికారిగా రు 5000/- పూచీకత్తు మీద కావలి ఆర్.డి.ఓ. వారిచే 8.4.81 తేదీన 10.000/- రూపాయల ఫిడిలిటీ బాండు ప్రొవిజనల్‌గా ఇవ్వబడి ప్రస్తుతం ఆ పోస్టులో పనిచేస్తున్న నేను ఆ పోస్టుకు రాజీనామా చేసి, ఆ పోస్టుకు సంబంధించిన బాండు రద్దు చేయవలసిందిగా కోరుతూ ఈ క్రింది చిరునామాకు దరఖాస్తు చేసుకున్నాను. ఈ విషయంలో ఎవరికైనా ఏమైనా అభ్యంతరాలుంటే ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు. ఆ తరువాత నా రాజీనామాను ఆమోదించి, నా బాండును రద్దు చేయవలసిందిగా కోరుతున్నాను.

ఇట్లు
కొన్నలంగర్తి పద్మావతమ్మ
C/o. కొన్నలంగర్తి శేషాచలం
వాయిణారెడ్డిపేట గ్రామం, నెల్లూరుజిల్లా

నెల్లూరు 1వ అ॥ది॥ము॥ కోర్టులో

E. P. No 103/8

O. S No. 100/62

పి. యశోదమ్మ -ది హో
బి)పి. సుబ్బారెడ్డి వగైరాలు -జె.డి.
- యూలం బోటీసు -

ఇందుమూలముగా యావన్మంది తెలియజేయడమేమనగా క్రింది షెడ్యూలు దాకా స్థిరాస్తిని పై కోర్టులో 6.7.88 తేది ఉదయం 10.30 గం॥ మొదలు సాయంత్రం 5 గం॥ లోగా యూలం చేయబడును. కావున పాటదారులు పాట పెట్టవచ్చును.

షెడ్యూలు నెల్లూరు ఏ.డి. యిలాకా నెల్లూరుజిల్లా, కనుపర్తిపాడు గ్రామము లోని కెనాంబెండ్సు కాలువ మాగాణి భూమి పట్టా నం. 9 సర్వే నం, 508 పూర్తి విస్తీర్ణం యే 5.61 ట్లు అనుభవ విస్తీర్ణం యే 5.61 ట్లు

ఉ హో వెలువ రు. 38,660/-
అపిలా వెలువ రు. 84,150/-

విశ్వకూడ నుంచరామిరెడ్డి
ఉ హో తరపు అడ్వొకేటు

రూ॥ 450/-కే గ్యాస్ స్టౌ

మీరు మెచ్చే
అన్ని రకములైన గ్యాస్
స్టౌలు మావద్ద సరసమైన
ధరలకు లభించును



ప్రత్యేక ఉత్తరువు:

కొత్త గ్యాస్ కనెక్షన్ తీసికొను
నపుడు వినియోగదారులు గ్యాస్
స్టౌను విధిగా గ్యాస్ డీలర్షిప్‌దారే
కొనవలసియుండును. వారి యిష్టం
వచ్చినచోట వారిసిబ్బంది స్టౌను
ఐ. ఎస్. ఐ. మార్కు పుండే
దాన్ని ఖరీదు చేసుకోవచ్చు.

రెడ్డి & రెడ్డి

ఫోను రేష్. నెల్లూరు 3666

పినాకినీతీరం

(2 వ పేజీ కొరవ)

పేదవాడవేవి అపాత్ర దానవర్యాలు జరుగుతూ వుంటాయి. ఆ సత్కార్యానికి తమ పుత్ర కళత్రాదుల నిమిత్తం ధనాన్ని వ్యయం చేయడం మనం పెద్దవారిలో చెప్పుకుంటూ వున్నాము. అయితే ఆ ధనం ఎవరి సొమ్ము? ఆ ధనాన్ని ఎవరు సంపాదించారు? ఎలా సంపాదించారు? ఆ ధనాన్ని ఎవరి కోసం వదిలి వెళ్ళారు? ఇవన్నీ ఆలోచించవలసిన విషయాలు. ఆ ధనాన్ని సంపాదించడంలో ఎన్ని అన్యాయాలు, అక్రమాలు, మోసాలు, దగాలు జరిగాయో ఎవరికి తెలుసు? ఆ ధనాన్ని ఎవరి కోసం వదిలి వెళ్ళారో వారికి ఆ ధనం ఎలా ఉపయోగపడుతుందో ఎవరికి తెలుసు? ఆ ధనం వారికి ఉపయోగపడుతుందా, లేదా? ఆ ధనం వారికి ఉపయోగపడకపోగా, ఆ ధనం వారి జీవితాలను ఎలా నాశనం చేస్తుందో ఎవరికి తెలుసు? ఆ ధనం వారి జీవితాలను ఎలా నాశనం చేస్తుందో ఎవరికి తెలుసు? ఆ ధనం వారి జీవితాలను ఎలా నాశనం చేస్తుందో ఎవరికి తెలుసు?

ఆ ఎన్నో పుత్రులకు ఈ మండలాధిపత్యమనే ఒక్క పుత్రిక కన్యాదానానికి ఈ భూమి పుత్ర కళత్రాదుల నిమిత్తం ధనాన్ని వదిలి వెళ్ళారు. ఆ ధనం వారికి ఉపయోగపడుతుందా, లేదా

న్యాయం

(1వ పేజీ తరువాయి)

ప్రయోగాలు చేస్తున్నారు. న్యాయవిద్యా లేక న్యాయస్థానాలు అనుమతులలో పుంటాపోవటంతో అవి నామకార్థంగా బహిరంగ ప్రచారానికి మాత్రం ఉప యోగపడుతున్నాయి. న్యాయవాదులు ఉచితంగా న్యాయ సహాయం అందిస్తేనవ్వు ఈ శిబిరాలవల్ల ఎటువంటి ప్రయోజనం వుండదు. లోక్ అదాలత్ విషయంలో, కూడా ఎటువంటి అధికారసూలా చట్టబద్దత లేదు. కొందరు న్యాయాధిపతులు దీనిపట్ల వ్యతిరేకం వ్యక్తంచేస్తున్నారు. న్యాయవాదులు, న్యాయార్థులు కూడా అంత ఆసక్తి లోక్ అదాలత్ పట్ల చూపించడం లేదు. ఈ కారణాలన్నిందివల్లా ఇవికూడా కేవలం ప్రచారసాధనాలుగా మిగిలిపోతున్నాయి.

ఈ పరిస్థితులలో న్యాయస్థానాలమీద, న్యాయాధిపతులమీద, న్యాయవాదులమీద ప్రజలలో విశ్వాసం సన్నగిల్లుతుంది. న్యాయార్థులలో నిరుత్సాహం ప్రబలుతున్నది. ఇది దేశ శ్రేయస్సుకు మంచిది కాదు.

సమకాలీన సమాజ అవసరాలు, పరిస్థితులు, కాలానుగుణంగా సంభవిస్తున్న మార్పులు, మానవజీవనంలో వస్తున్న తేడాలు, నైతిక విలువలనుబట్టి న్యాయ వ్యవస్థను పునర్నిర్మించి, అనుభవజ్ఞులైన న్యాయాధిపతులు, నిపుణులు, రాజకీయ నాయకులందరూ సమిష్టిగా ఆలోచించి న్యాయవ్యవస్థలో చేయదగిన, చేయవలసిన మార్పులను, పునర్వ్యవస్థీకరణను తక్షణం చేయడం అవసరం. అందుకు తగిన సమయం ఆసన్నమైంది.

ధనవ్యయం, కాలహరణం ఫలితంగా సామాన్యుడు న్యాయస్థానాలకు దూరం కావటంటే న్యాయవ్యవస్థ వమ్మవుతుంది పాలయ్యే ప్రమాదంలో పడవచ్చు! న్యాయవ్యవస్థ సూత్రాలు, లక్ష్యాలు, ధ్యేయాలు, ప్రవర్తనా నియమాలలో విప్లవాత్మకమార్పులు తీసుకుని రాకుంటే ప్రజలు అవస్థలపాలు కాక తప్పదు. ★

శాసనం

(4వ పేజీ తరువాయి)

ప్రాంతాలలో శిస్తు వసూలు చెయ్యడానికి నియమించబడిన అధికార్లని తెలుస్తున్నది. దట్టడి అనేది "కత్తి" పదానికి పూర్వ రూపంగా భావించవచ్చు.

శాసనపాఠం

మొదటివైపు

స్వస్తి. శ్రీ సకలభువన చక్రవర్తిన్ శ్రీ కులోత్తుంగ రాజేంద్రచోడుని విజయరాజ్య సంవత్సరంబులు వర్తన్ యనిమిదవ శ్రీ హిగాంగాత్తినక మాసమున పౌర్ణమాస్ మాకాస్యము శనివార బనాట్ల శ్రీమతు ఎఱ్ఱసిద్ధన దేవమహారాజు మూల భృత్యులైన పామూరి బంటువాడు అఱువ దంఢ్రు నాయకులుండమ్మెలిన యఱ్ఱసిద్ధి రాజునకు ధర్మనిమిగా కెన్నానది సంగ మమునన్న

రెండవవైపు

మసంగమేశ్వర మహాదేవర కుం కామూరి దక్షిణమున మల్లినాథుని కుంట్ల డ్బా— దిన భూమిదిశ దువ్వాలి ప్రోలిదట్టడి అనుమూరి కామిరట్టడ యు రాజు-షాలివృద్ధి గాంజె ఱ్ఱ గట్టించి ఆ చంద్ర తారక బగానిస్పతిరి ఆ ధర్మమా కొలు మారా ప్రతిపాదయమాపి స్వదత్తాః పరదత్తా వా యో హరేతవసుంధరా ఆ ఢీమ శిరా నన్నాలివి పిట్టాయూరా మతి క్రిమి.

ముందు పేర్కొన్న అర్థముంకు గమనిస్తూ శాసనం పాతాంకు చదివే ఇది భూదాన నెట్టురాజాలకు సంబంధించిన శాసనమని అర్థమవుతుంది. మూడా నం సంగతి ఎట్టున్నా అనుమానమున్వం చెయ్యి యువ్వటకి స్థిరంగా వుంది. చెఱ్ఱు పెద్దాల మాగాణిభూమికి సీరు సరఫరా చేస్తున్నది. శిధిలమైన పామూరు గ్రామానికి దక్షిణంగా ఈ చెరువు వుంది. మల్లినాథునికుంట అనే పేరుతో ఒక కోనేరు వుండేదని స్థానికుల కథనం. అది ఇప్పుడు కనిపించడంలేదు. ★

సినిమా వార్తలు

(7వ పేజీ తరువాయి)

గులో రజతోత్సవాలు, శతదినోత్సవాలు సాధించాయి. అందేక, ఇప్పుడు చాలామంది తెలుగునిర్మాతలు ఆ దర్శకుల దృష్టి ముందు 'క్యూ'లో నిలుచోమన్నారు. ఆ దర్శకులు అవకాశాన్ని బాగా వినియోగించుకుంటారా? తమిళ చిత్రానికి తీసుకునే పారితోషికంకన్నా తెలుగుచిత్రానికి ఎక్కువ అడుగుతున్నారట. మన నిర్మాతలు ఒకరిమీద ఒకరు పోటీపడి, ఆ దర్శకులు అడిగినంత సొమ్ము ఇచ్చి బుక్ చేసుకుంటున్నారు. కొద్దిరోజులుపోతే తెలుగు చిత్రాలకు బాగా తమిళ వాసన పట్టుకుంటుందనడంలో ఎలాంటి సందేహమూలేదు.

మన రచయితలు దర్శకులుకూడా విశిష్టత దాంతిలో కుటుంబగాధలను తెరకెక్కించే ప్రయత్నాలు చేయకపోతే పేరిమనుగడ అంతంతమాత్రమే అవుతుందనడంలో సందేహంలేదు ★

కథ అడ్డంతిరిగింది

(7వ పేజీ తరువాయి)

చిత్రాలే గొప్పవి. తమిళచిత్రాల్లోనటిస్తేనే మాకు తృప్తి. తమిళ నిర్మాతలు చాలా మంచివారు,"అంటూ తమిళపత్రికలకు ఇంటర్వ్యూలుఇస్తున్నారు. రాధికకు ఇప్పుడు ఒకటో రెండోతప్ప తెలుగు చిత్రాలుఅట్టేలేవు. తమిళ తమిళ హీరో విజయ్‌కాంత్ దాక్షిణ్యంతో ఎన్నో తమిళ చిత్రాలలో బుక్ అయింది. అలాగే రాధ తమిళనటుడు శివాజీ కొడుకు ప్రాపకంతో తమిళ చిత్రాలలో ఛాన్సులు సంపాదించుకుంటోంది. డా. రాజశేఖర్ తను నటించే ప్రతిచిత్రంలో జీవిత వుండాలని పట్టుపడుతున్నాడని వచ్చినప్రచారందృష్ట్యా ఇటుపైన ఆమెను సిఫారస్ చేసేట్లులేదు. అందేక, జీవిత ఏ తమిళనటుని సాయంతోనో తమిళచిత్రంలో ఛాన్సులు సంపాదించుకోవల్సిందే, తాకలేరు ఇట్లావుంటుంది మరి.

చిత్రసమీక్ష

(7వ పేజీ తరువాయి)

వున్నవేసివున్న ఒకవిలన్ దారిలో రాధికను అపహరిస్తాడు. పెళ్ళిమంటపం చేరుకున్న రాజానుచూసిన - రంజిత, రాజాతో తనకు జరిగిన పెళ్ళి విషయం చెపుతుంది. రాధికను విలన్ ప్రమాదం నుంచి తప్పిస్తాడు. ఇద్దరిపెళ్ళి సవ్యంగా జరిగిపోతుంది. ఇదీ కథాంశం.

సవలకు సంబంధించిన ఈ కథను చాలా వరకు యధాతథంగా అనుసరించటంవల్ల ఈనాటి సినిమాల్లో కనిపించే స్పీడు చిత్రంలో కనిపించదు. స్పీడుకు అలవాటుపడిన ప్రేక్షకులకు ఇది కొంత నిరాశ కలిగిస్తుంది. ఈపాటు స్పీడుమంచి దర్శకులు, ప్రేక్షకులు ఎప్పుడు పైటపడతారో

అర్థంకావటంలేదు.

అభిషేక్ పాత్ర పేలవంగా నడిచింది. ఇందుకు చిరంజీవి, ఒక్కడుమీద ఈ పాత్రపోగటంవల్ల ఈ పాత్రలో హీరోయిజం తగ్గింది. ఇదేకాదు ఏపాత్రనూ దర్శకుడు సక్రమంగా పట్టుకోలేకపోయారు. పాత్రలచేత సంభాషణలు చెప్పించారేకాని ఆ నటులనుంచి నటన రాబట్టుకోలేకపోయారు. ఆ కారణంగా బలంగా రావలసిన సన్నివేశాలు నీరసించిపోయాయి.

కళ్యాణచక్రవర్తి నటనను, సంభాషణల ఉచ్చారణను అభివృద్ధిచేసుకోవలసిన అవసరంవుంది. ఆశ్విని ముగ్ధత్వాన్ని బాగా ప్రదర్శించింది. ఇంకా ఇంకా కృషి చెయ్యవలసివుంది. పాతనటులు జగ్గయ్య, షావుకారు జానకి, గుమ్మడి గొప్పగా వున్నారు. వేలు, వీరభద్రరావు, తంద్రి మోహన్‌లను ఉపయోగించుకోలేక పోయారు. కాశీవిశ్వనాథ్ మాటలు, మహాదేవన్ సంగీతం బాగున్నాయి. ★

వివేకా మెడికల్స్

పొగతోట సెంటర్

ట్రంకురోడ్డు-నెల్లూరు

ఫోన్ : 7691

అన్ని ప్రముఖ కంపెనీల మందులు, వెటరినరి, మరియు ఫ్యాన్సీ వస్తువులు సరసమైన ధరలకు లభించును.

ఇల్లు బాడుగకు

నెల్లూరు వి. ఆర్. కాలేజి సెంటర్ సిమ్లా ప్రక్కన, యునైటెడ్ మొజాయిక్స్ వుండిన డోర్ నం. 16/842 గల ఇల్లు బాడుగకు ఇవ్వబడును. (ఆఫీసులకు ఏజెన్సీలకు మాత్రమే)

వివరములకు :

కె. శ్రీనివాసులురెడ్డి

ఫోన్ : 4854

In the Court of the Principal Subordinate Judge of Tirupati

O. S. No. 102 of 87

Bank of Baroda, Tirupati Branch rep by its Branch Manager -Plaintiff

Vs.

Periaswamy Thangavelu & another -Defendants

Notice to the first defendant

To

Sri Periaswamy Thangavelu

s/o Periaswamy,

107, Mangalam village,

Tirupati Urban Mandal,

Sir,

Please take notice that the plaintiff filed the above suit for the realisation of the Term Loan against you and another stands posted to 7-6-88 for your appearance either in person or through an Advocate. If you fail to appear before the Court on the above date at 10 A M the matter will be decided exparte, in your absence

V. Dhananjaya Varma
Advocate for the Plaintiff
Tirupati Dt 10-5-88

The largest selling name with the largest range.



USHA

WATER COOLERS

A quality product from
SHRIRAM
REFRIGERATION IND. LTD.

Sales & Service

Babu Electronics

KAPU STREET

NELLORE

Phone : 4212

తెలుగు టీచర్ కావలెను

మద్రాసు మా హాస్టల్‌లో పనిచేయుటకు లేడీ తెలుగు టీచర్ కావలెను తెలుగు విద్వాన్ లేదా తెలుగు మీడియంలో డిగ్రీ చేసినవారు అప్లయి చేయవచ్చును. పాస్‌పోర్టు సైజు ఫోటో బయోడేటాతో వెంటనే అప్లయి చేయండి.

హాస్టల్ హోల్డర్స్

175, లాయర్స్ రోడ్, మద్రాసు-86

బ్రహ్మదేవం గ్రామపంచాయితీ

టెండరు ప్రకటన

బ్రహ్మదేవం గ్రామపంచాయితీకి 1988-89 సం॥కు ఈ దిగువ కనపరచిన వస్తువులు సప్లయి చేయుటకు అధరైజ్డ్ డీలర్లనుండి సీల్డు టెండర్లు 25-5-88 తేదీన ఉదయం 11 గంటల వరకు నిర్ణయించిన ధరావతులు చెల్లించి, రశీదుతోటి టెండర్లు పంపుకొనవలెను రాబడిన టెండర్లు అదేరోజు సాయంకాలం 4 గం॥కు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

1) 4' ట్యూబులు, 40 వా. స్క్రూ బల్బులు స్టార్టర్లు. హోల్డర్లు, చౌకులు వగైరా ఎలక్ట్రికల్ విడిభాగములు టాక్సు మినహాయింపుతో ధరావతు రు. 100/-
2) హాండుబోరుకు సంబంధించిన నం. 4 హెడ్లు, హాండిల్సు, బకెట్ వాషర్లు నట్లు వగైరా ధరావతు రు. 25/-
3) ఫినాయిలు, బ్లీచింగు పౌడరు 25/-

కలికి రమణారెడ్డి

సర్పంచ్

ప్రకటన

నెల్లూరు స్టోన్‌హౌస్‌పేటలో వ్యాపారం చేయు గ్రంధి వీరరాఘవయ్య & కంపెనీ వారు నాకు 30-5-87న రు. 7500/- తీసుకొని ప్రామిసరి నోటు వ్రాసి యిచ్చినారు. సదరు ప్రోనోటు వసూలు నిమిత్తం తీసుకొని వచ్చినపుడు బస్సులో పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికితే నాకుచేర్చిన తగిన బహుమతి ఇవ్వబడును. ఈ ప్రామిసరినోటు వసూలు చేసుకొనుటకు ఎవరికిని హక్కులేదు. నేనేహక్కుదారుడను.

జొన్నలగడ్డ శేషాచలం

నారాయణరెడ్డిపేట గ్రామం నెల్లూరుజిల్లా.

శ్రీ పెనుశిల నరసింహస్వామివారి దేవస్థానం

పెంచలకోన-రాపూరు మండలం-నెల్లూరు జిల్లా.

వేలంపాట ప్రకటన

నెల్లూరుజిల్లా, రాపూరు మండలము పెంచలకోనలో వేంచేసియున్న శ్రీ పెనుశిల నరసింహస్వామివారి దేవస్థానము తాలూకు ఈ క్రింది వివరించిన బహిరంగ వేలంపాటలు 9-6-88 ఉదయం 11.00 గం॥ సదరు దేవాలయం వద్ద జరుగును. కాలపరిమితి 19-6-88 తేది నుండి 31-3-89 తేది వరకు.

1) అంగడి పెట్టి కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు.
2) 8 దేవాలయములలో కొబ్బరిచిప్పలు వసూలు చేసుకొనే హక్కు.
3) తలనీలాలు వసూలుచేసుకునే హక్కు.
4) ప్రసాదములు (లడ్డు; వడ) అమ్ముకునే హక్కు.

పాటలో పాల్గొనువారు ప్రతిపాటలకు రూ. 1000 లు ప్రథమ ధరావత్తు చెల్లించవలయును. పాటపూర్తయిన వెంటనే ఆఖరు పాటదారు ప్రథమ ధరావత్తు రూ. 1000/-లు గాక పాట మొత్తములో 1/4 వంతు సొమ్ము చెల్లించవలెను. మిగత 3/4వంతు సొమ్మును 18-7-88 తేది లోపల చెల్లించవలయును. దేవస్థానమునకు బకాయి వున్నవారెవరును పాటలలో పాల్గొనరాదు. సదరు పాటలను హైదరాబాదు శ్రీ ఎండోమెంట్సు డిపార్టుమెంటు కమీషనరుగారి ఆమోదము ఉత్తరువులకు లోబడి జరుపబడును. మిగతా పాట షరతులను దేవస్థానం ఆఫీసు నుండి గాని, పాట సమయమందుగాని తెలిసికొనవచ్చును.

యమ్. పెంచలయ్య, B. A.,

కార్యనిర్వాహణాధికారి.

జిల్లావార్తలు - విశేషాలు

ఉపాధ్యాయుల బదిలీలు- నారాయణరెడ్డి పంచేహం

ఉమ్మడాస్థుల ఇన్నప్పుడూ మంచి పేరే తెచ్చిపెట్టిన ఉపాధ్యాయుల బదిలీ ప్రభుత్వం రద్దు చేసి, ఈ అంశంలో, మధ్యవర్తుల మంత్రాంగాన్ని శ్రీ ఎం. వి. నారాయణరెడ్డి ఇక ధర్మసంకటంలో లేకుండా చేస్తున్నాడు.

మామూలుగా టీచర్ల బదిలీలు జరిగినప్పుడు, ఆయా ఖాళీల్ని ముందుగానే ప్రకటించడం, ఆ ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానించడం, ఆ దరఖాస్తులను పరిశీలించి, ఎంపిక చేసిన వారికి బదిలీ ఉత్తర్వులు జారీ చేయడం, ఈ తతంగం అంతా పూర్తి కావడానికి కనీసం రెండు నెలలు పడుతుంది. ఈ రెండు నెలలూ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఇతర ప్రముఖుల చుట్టూ తిరిగి, వారి సిఫార్సులు సంపాదించడానికి ఉపాధ్యాయులు ఎంతో ప్రయత్నిస్తారు. ఈ ప్రయత్నాలలో ఎంతో డబ్బు ఖర్చు చేస్తారు. ఈ ప్రయత్నాలు ఫలించి, బదిలీ ఉత్తర్వులు అందుకున్న తరువాత, ఆ ఉత్తర్వులు అమలు జరపడానికి ముందు, ఆ ఉపాధ్యాయులు తమ పాత స్థానాలలో ఎంతో ప్రభావం చూపగలిగి ఉంటారు. ఈ ప్రభావాన్ని ఉపయోగించి, తమ బదిలీ ఉత్తర్వులను రద్దు చేయించుకోవడానికి కూడా ప్రయత్నిస్తారు. ఈ ప్రయత్నాలలో కూడా ఎంతో డబ్బు ఖర్చు చేస్తారు. ఈ ప్రయత్నాలు ఫలించి, బదిలీ ఉత్తర్వులు రద్దు అయిన తరువాత, ఆ ఉపాధ్యాయులు తమ పాత స్థానాలలో మళ్ళీ చేరడానికి ముందు, ఆ స్థానాలలో ఉన్న ఉపాధ్యాయులు ఎంతో ప్రయత్నించి, ఎంతో డబ్బు ఖర్చు చేసి, ఆ స్థానాలలో తమ పునర్నియామకాలకు ఉత్తర్వులు సంపాదించుకుంటారు. ఈ ప్రయత్నాలలో కూడా ఎంతో డబ్బు ఖర్చు చేస్తారు. ఈ ప్రయత్నాలు ఫలించి, పునర్నియామక ఉత్తర్వులు అందిన తరువాత, ఆ ఉపాధ్యాయులు తమ పాత స్థానాలలో